# తొలి అక్షరం

తెలుగు దిన పత్రిక

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 202 పేజీలు - 08 ఆదివారం 15 జూన్ 2025

## బెయిల్ రావడంతో బోరుగడ్డ విడుదల

**తొలి అక్షరం/గుంటూరు,జూన్14:**రౌడీ షీటర్ బోరుగడ్డ అనిల్ జైలు నుంచి విడుదలయ్యారు. అనిల్ పై రాష్ట్రవ్యాప్తంగా 50కిపైగా కేసులు నమోదయ్యాయి. టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్, జనసేన అధినేత పవన్ కల్యాణ్‌పై అనుచిత వ్యాఖ్యలు చెయ్యడంతో గుంటూరు, అనంతపురం జిల్లాలలో బోరుగడ్డపై కేసులు నమోదయ్యాయి. గుంటూరులో చర్చి వివాదంలో కర్లపూడి బాబూప్రకాష్ ను బెదిరించిన ఘటనపై కేసు నమోదు అయ్యింది. గతేడాది అక్టోబర్ లో బోరుగడ్డను పోలీసులు అదుపులోకి తీసుకుని కోర్టులో హాజరుపర్చడంతో రిమాండ్ విధించింది. దీంతో బోరుగడ్డను రాజమండ్రి సెంట్రల్ జైలుకు తరలించారు. అప్పటినుంచి బోరుగడ్డపై నమోదైన కేసులలో పోలీసులు వివిధ కోర్టులలో హాజరుపర్చారు. 2016లో పెదకాకాని సర్వేయర్ మల్లిఖార్జునరావును బెదిరించిన కేసులో గుంటూరు కోర్టు బెయిల్ మంజూరు చెయ్యడంతో గుంటూరు జిల్లా జైలునుంచి బోరుగడ్డ విడుదలయ్యారు.



## నాలాల్లో పేరుకుపోయిన చెత్త తొలగింపు

**వేగంగా పనులు పూర్తి చేయాలన్న హైడ్రా కమిషనర్**

**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్14:** నగరంలోని నాలాల్లో పేరుకుపోయిన చెత్త తొలగింపు పనులు వేగవంతంచేయాలని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ అధికారులను ఆదేశించారు. నాలాల్లో ఎక్కడా ఆటంకాలు లేకుండా చూడాలని, నాలా ఆక్రమణలుంటే తొలగించాలన్నారు. శుక్రవారం చింతల్‌బస్తీ మీదుగా సాగే బుల్కాపూర్ నాలా విస్తరణ పనులను ఆయన పరిశీలించారు. చింతలబస్తీలో మూడ్రోజుల క్రితం తొలగించిన నాలా ఆక్రమణల కింద భారీగా పేరుకుపోయిన పూడికను తొలగించాలన్నారు. శంకర్ పల్లిలోని బుల్కాపూర్ చెరువు నుంచి వచ్చే నాలా మియాఖాన్ గడ్డ, జన్వాడ, ఖానాపూర్,

మిగతావి 2లో

## బ్లాక్ బాక్స్ విశ్లేషించాక అసలు విషయాలు గుర్తింపు

☛విమాన ప్రమాద ఘటనపై ఐదుగురితో కమిటీ☛వివిధ రంగాల నిపుణులతో ఉన్నతస్థాయి దర్యాప్తు☛భవిష్యత్‌లో ప్రమాదాలు జరక్కుండా లోతుగా అధ్యయనం☛కేంద్ర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు




**తొలి అక్షరం/న్యూఢిల్లీ, జూన్ 14:**అహ్మదాబాద్‌లో జరిగిన ఘోర విమాన దుర్ఘటనను పౌర విమానయాన శాఖ అత్యంత తీవ్రంగా పరిగణిస్తోందని కేంద్ర విమానయానశాఖ మంత్రి రామ్మో హన్ నాయుడు తెలిపారు. విమానయాన భద్రతపై శనివారం ఆయన ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. అనంతరం దిల్లీలో మీడియాతో మాట్లాడారు. ప్రమాదం జరిగిన వెంటనే ఘటనాస్థలిలో సహాయచర్యలు చేపట్టినట్లు తెలిపారు. గుజరాత్ ప్రభుత్వం, పౌరవిమానయాన శాఖ సంయుక్తంగా స్పందించినట్లు పేర్కొన్నారు. ఘటన జరిగిన వెంటనే మంటలార్పి.. మృతదేహాలను అక్కడి నుంచి తరలించాం. దుర్ఘటనపై విచారణకు తక్షణమే ఐదుగురు సభ్యుల కమిటీని ఏర్పాటు చేశాం. అవసరమైతే మరికొంత మంది సభ్యులనూ బృందంలో చేరుస్తాం. శుక్రవారం సాయంత్రం ఘటనాస్థలిలో బ్లాక్స్‌బాక్స్ దొరికింది. దానిని విశ్లేషించిన తర్వాత ఏం జరిగిందనేది పూర్తిగా తెలుస్తుందని అన్నారు. అందులో ఏముందో తెలుసుకునేందుకు మేమూ ఆతృతగా ఎదురుచూస్తున్నాం. దుర్ఘటనలో మరణించిన వారి కుటుంబాల బాధను అర్థం చేసుకోగలను. నా తండ్రి కూడా ప్రమాదంలోనే మరణించారు. ఆ బాధ నాక్కూడా

మిగతావి 2లో



## ముగ్గురు మంత్రులకు ఛాంబర్ల కేటాయింపు

**- త్వరలోనే అధికారిక విధుల్లోకి మంత్రులు**

**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్14:** తెలంగాణ మంత్రి వర్గంలో కొత్తగా చేరిన మంత్రులకు సచివాలయంలో చాంబర్ల ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈ మేరకు సాధారణ పరిపాలన శాఖ జీఏడీ చాంబర్ల కేటాయింపుపై ఉత్తర్వులు జారీ చేసింది. ఇటీవల మంత్రివర్గంలోకి తీసుకున్న అడ్లూరి లక్ష్మణ్‌కు సచివాలయ మొదటి అంతస్తులో 13, 14, 15, 16 నంబర్ గదులు కేటాయించగా, మంత్రి వివేక్ వెంకటస్వామికి రెండో అంతస్తులో 20, 21, 22 నంబర్ గదులు లభించాయి. వాకిటి శ్రీహరికి రెండో అంతస్తులోనే 26, 27, 28 నంబర్ గదులు కేటాయించారు. ఇప్పుడు చాంబర్లు కేటాయింపుతో వీరు త్వరలోనే తమ శాఖల అధికారిక

మిగతావి 2లో

## హైటెక్స్‌లో సినీ సందడి

- అట్టహాసంగా గద్దర్ అవార్డుల వేడుక
- తరలివచ్చిన తెలుగు తారా లోకం
- అల్లు అర్జు, బాలకృష్ణలకు రేవంత్ అవార్డుల అందచేత




**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్ 14:** తెలంగాణ గద్దర్ అవార్డుల ప్రదానోత్సవం హైటెక్స్‌లో ఘనంగా మొదలైంది. దాదాపు దశాబ్దం తరవాత మళ్లీ సినిమా పండగ జరగడంతో సర్వత్రా హర్షాతిరేకాలు వ్యక్తం అయ్యాయి. సీఎం రేవంత్‌రెడ్డితోపాటు- పలువురు

మిగతావి 2లో



## మధ్యప్రదేశ్‌లో ఎన్‌కౌంటర్

**- నలుగురు మావోల మృతి**



## విమాన ప్రమాద బాధితులకు 25 లక్షల తక్షణ సాయం

## జగన్‌తో మిలాఖత్ అయి కృష్ణా జలాల దోపిడీ

- కృష్ణా జలాల వాటాను కేవలం 299 టిఎంసిలకే పరిమితం
- పదేళ్లలో దోచిపెట్టిన ఘనలు బిఆర్ఎస్ పాలకులు
- బనకచర్లపై మేము అప్రమత్తంగానే ఉన్నాం
- హరీష్ వ్యాఖ్యలపై మండిపడ్డ మంత్రి ఉత్తమ్



**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్ 14:** నదీ జలాల హక్కులపై తెలంగాణకు నష్టం చేసింది ఆర్ఎస్ పార్టీనే అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆరోపించారు. కృష్ణానది వాటాను కేవలం 299 టిఎంసిలకే పరిమితం చేశారని.. బిఆర్ఎస్ హయాంలోనే ముచ్చుమర్రి, మాల్యాల నుంచి నీటిని తరలించారని అన్నారు. రాయలసీమ ఎత్తిపోతలపై అపెక్స్ కౌన్సిల్‌ను మీరెందుకు సంప్రదించలేదని ప్రశ్నించారు. ఎపి రోజూ 3 టిఎంసిలు మళ్లిస్తుంటే కెసిఆర్ చోద్యం చూశారని.. జగన్, కెసిఆర్ మధ్య అవగాహన తోనే తెలంగాణ నీటిని ఎపికి దోచిపెట్టారని పేర్కొన్నారు. ఏపీ ప్రభుత్వం నిర్మించతలపెట్టిన గోదావరి-బనకచర్ల ప్రాజెక్టు విషయంలో తెలంగాణ ప్రభుత్వంపై మాజీ మంత్రి హరీశ్‌రావు చేసిన ఆరోపణలను మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి తోసిపుచ్చారు. గోదావరి-బనకచర్ల ప్రాజెక్టుపై నిర్ణయాత్మకంగా వ్యవహరిస్తున్నాం. జనవరి 22న కేంద్ర జలశక్తి, ఆర్థికశాఖ మంత్రులకు లేఖ రాశాను. ఆ ప్రాజెక్టుపై అభ్యంతరాలు తెలిపాను. బనకచర్ల ప్రాజెక్టుపై కాంగ్రెస్ పార్టీ మౌనం వహించలేదు. చట్టపరంగా ముందుకెళ్తున్నాం.

మిగతావి 2లో




## ప్రధాని విశాఖ పర్యటన ఖరారు

**- 21న అంతర్జాతీయ యోగా డేకు హాజరు**

## బనకచర్ల దోపిడీని అడ్డుకోవడంలో విఫలం

- ముఖ్యమంత్రి, నీటిపారుదల మంత్రుల నిర్లక్ష్యం
- కేంద్రం చేయూతనిస్తుంటే ఎంపిలు ఏం చేస్తున్నారు
- నిలదీసిన మాజీ మంత్రి హరీష్ రావు



**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్ 14:** గోదావరి జలదోపిడీ జరుగుతుంటే ప్రభుత్వం నిమ్మకునీరెత్తినట్లుగా ఉందని మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆరోపించారు. దీనిని తక్షణమే అడ్డుకోవాలని డిమాండ్ చేశారు. కృష్ణా జలాలను అక్రమంగా తరలించడానికి పోతిరెడ్డిపాడు ఎలా మారిందో.. గోదావరి

మిగతావి 2లో

## వరుసగా రెండోరోజూ ఎఐజి ఆస్పత్రికి కెసిఆర్

**- జలుబు తదితర కారణాలతో వైద్య పరీక్షలు**



**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్ 14:** మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ గచ్చిబౌలి ఏఐజీ ఆస్పత్రికి వైద్య పరీక్షల కోసం వెళ్లారు. గత కొంత కాలంగా జలుబుతో బాధపడుతున్న కెసిఆర్ ఆరోగ్య పరీక్షల కోసం శనివారం ఉదయం ఏఐజీ ఆస్పత్రికి వెళ్లారు. ఆయన వెంట కుటుంబసభ్యులు, మాజీ మంత్రి హరీష్ రావు, తదితరులు ఉన్నారు. శుక్రవారం కూడా ఆస్పత్రికి వెళ్లి వైద్య పరీక్షలు చేయించుకున్న కెసిఆర్ మరోసారి ఆస్పత్రికి వెళ్లారు. వైద్య పరీక్షలు పూర్తి అయిన తర్వాత నందీనగర్‌లోని నివాసానికి వెళ్లనున్నారు. ఐదు రోజుల పాటు- నందీనగర్ నివాసంలో

మిగతావి 2లో



## విమాన ప్రమాద బాధితులకు 25 లక్షల తక్షణ సాయం

**తొలి అక్షరం/న్యూఢిల్లీ, జూన్ 14:** విమాన ప్రమాద బాధితులకు ఎయిర్ ఇండియా సంస్థ తక్షణ ఆర్థిక సాయం ప్రకటించింది. మధ్యంతర సాయం కింద బాధితులకు రూ.25 లక్షలు ఇవ్వనున్నట్టు ప్రకటించింది. బాధితులకు గతంలో టాటా సన్స్ ప్రకటించిన రూ. కోటి ఆర్థిక సాయానికి ఇది అదనమని పేర్కొంది. ఎక్స్ వేదికగా ఎయిర్ ఇండియా పోస్టు పెట్టింది. ఈ కష్ట సమయంలో బాధిత కుటుంబాలకు తాము అన్ని రకాలుగా అండగా ఉంటామని ఎయిర్ ఇండియా పేర్కొంది. బాధిత కుటుంబాలకు సాయం కోసం క్షేత్రస్థాయిలో తమ బృందాలు కృషి చేస్తున్నాయని తెలిపింది. ఇందులో భాగంగానే మధ్యంతర ఆర్థిక సాయం ప్రకటించినట్టు- వెల్లడించింది. ప్రమాద ఘటన తమను ఎంతో కలచివేసిందని పేర్కొంది.

## ప్రధాని విశాఖ పర్యటన ఖరారు

**- 21న అంతర్జాతీయ యోగా డేకు హాజరు**



**తొలి అక్షరం/విశాఖపట్నం,జూన్ 14:** ప్రధానమంత్రి నరేంద్రమోదీ విశాఖ పర్యటన ఖరారైంది. ఈనెల 21న విశాఖలో ఏర్పాటు- చేసిన అంతర్జాతీయ యోగా దినోత్సవంలో మోదీ పాల్గొననున్నారు. ప్రధాని పర్యటనకు సంబంధించిన షెడ్యూల్ విడుదలైంది. 20న సాయంత్రం భువనేశ్వర్ నుంచి ప్రధాని విశాఖ చేరుకుని తూర్పునౌకాదళం అతిథి గృహంలో బస చేస్తారు. 21న ఉదయం 6:30 నుంచి 7:45 గంటల వరకు విశాఖ సాగరతీరంలోని ఆర్కే బీచ్ లో అంతర్జాతీయ యోగా దినోత్సవంలో పాల్గొంటారు. అదే రోజు ఉదయం 11:50 గంటలకు విశాఖ నుంచి దిల్లీ బయలుదేరతారు. ఈ నెల 21న విశాఖలో ప్రపంచ యోగా దినోత్సవ నిర్వహణ ఏర్పాట్లు- చురుగ్గా జరుగుతున్నాయి. ప్రధానితోపాటు- 5 లక్షలు మంది యోగా చేసేలా ఏర్పాట్లు- చేస్తున్నారు. ప్రతి వెయ్యి మందికి ఒక బ్లాక్ ఏర్పాటు- చేసి, ఒక యోగా - ట్రైనర్‌ను అందుబాటు-లో ఉంచేలా ప్రణాళిక రూపొందించారు. ఇందుకోసం ఆంధ్రా వర్సిటీ-, కేంద్ర ఆయుష్ విభాగాలతో పాటు రాష్ట్ర క్రీడా సంస్థ నిపుణులు విశాఖలో శిక్షణ ఇస్తున్నారు.

## నాలాల్లో పేరుకుపోయిన చెత్త తొలగింపు

(మొదటి పేజీ తరువాయి)

కోకాపేట, నార్సింగి, పుప్పాలగూడ, మణికొండ, రాయదుర్గం, ఓయూకాలనీ, షేక్ పేట, బీజేఆర్ నగర్, మహాత్మాగాంధీ నగర్, హాఖీమ్సా విరాట్‌నగర్, బృందావన్ కాలనీ, టోలిచౌకి, మెహిదీపట్నం మిలటరీ ఏరియా, బంజారాహిల్స్ రోడ్డు నంబరు 12, చింతలబస్తీ, తుమ్మలబస్తీ, ఖైరతాబాద్ మీదుగా హుస్సేన్ సాగర్‌కు వరదనీరును తీసుకువస్తుంది. చింతల్ బస్తీలో ఇటీవల హైడ్రా అధికారులు నాలాల కబ్జాలను తొలగించే సమయంలో ధ్వంసమైన వాటర్ బోర్డు మెయిన్ పైప్ లైన్ ను అధికారులు రిపేర్లు చేసి నీటి సరఫరాను పునరుద్ధరించారు. ఈ పనులను ఎండీ అశోక్ రెడ్డి శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. హైడ్రా నాలా ఆక్రమణ తొలగింపు సందర్భంగా బంజారాహిల్స్ సంప్ ఔట్ లెట్ నుంచి మసాబ్ ట్యాంక్, ఏసీ గార్డ్స్ కు మంచి నీటిని సరాఫరా చేసే 300 ఎంఎం డయా పైప్‌లైన్ దెబ్బతిన్నది. స్పందించిన అధికారులు రిపేర్లు పూర్తి చేసి సరఫరా పునరుద్ధరించారు. అంతకు ముందు ప్రభావిత ప్రాంతాల ప్రజలకు ఇబ్బంది లేకుండా ఉచిత ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేశారు.

## ముగ్గురు మంత్రులకు ఛాంబర్ల కేటాయింపు

(మొదటి పేజీ తరువాయి)

బాధ్యతలను స్వీకరించనున్నట్టు తెలుస్తోంది. ఇప్పటికే వారికి శాఖల కేటాయింపులు కూడా పూర్తయ్యాయి. అడ్లూరి లక్ష్మణ్‌కు ఎస్సీ అభివృద్ధి, గిరిజన, మైనారిటీ- సంక్షేమం, దివ్యాంగులు, వృద్ధులు, ట్రాన్స్‌జెండర్ల సాధికారత వంటి సామాజిక రంగాలకు సంబంధించిన కీలక శాఖలు అప్పగించగా, వివేక్ వెంకట స్వామికి కార్మిక, ఉపాధి, శిక్షణ, ఫ్యాక్టరీలు, మైనింగ్, జియాలజీ వంటి పారిశ్రామిక రంగాల శాఖలు లభించాయి. వాకిటి శ్రీహరికి పశుసంవర్ధక, పాడి అభివృద్ధి, క్రీడలు, యువజన సేవల శాఖలు కేటాయించారు. ఈ నేపథ్యంలో సచివాలయంలో వీరికి కేటాయించిన కొత్త కార్యాలయాలు త్వరలో బిజీగా మారే సూచనలు కనిపిస్తున్నాయి. కొత్త మంత్రులతో కార్యాలయాల్లో కార్యకలాపాలు ఊపందుకునే అవకాశం ఉంది.

## బ్లాక్ బాక్స్ విశ్లేషించాక అసలు విషయాలు గుర్తింపు

(మొదటి పేజీ తరువాయి)

తెలుసు. హోంశాఖ సెక్రెటరీ ఆధ్వర్యంలో మరో ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేశాం. ప్రత్యేక అధికారులతో, వివిధ రంగాలకు చెందిన నిపుణులతో ఉన్నతస్థాయి కమిటీ ఏర్పాటు చేశాం. సంపూర్ణ దర్యాప్తు జరిపేందుకు ఈ కమిటీ సభ్యులు దోహదపడతారు. నిపుణుల విచారణ పూర్తయ్యాక తగిన సమయంలో మీడియాకు సమాచారమిస్తాం. రెండు నెలల్లోగా విచారణ పూర్తవుతుందని భావిస్తున్నాం. అంతేకాకుండా బోయింగ్ 787 సిరీస్‌ను తరచూ తనిఖీలు చేయాలని ఆదేశించాం అని రామ్మోహన్ నాయుడు మీడియాకు తెలిపారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి మాట్లాడుతూ.. విమాన ప్రమాదంలో చనిపోయిన కుటుంబాలకు సంతాపం వ్యక్తం చేశారు. గడిచిన రెండు రోజులు భారంగా గడిచిందని.. ప్రమాదంలో ఎవరైనా చనిపోతే ఆ కుటు-ంబం అనుభవించే బాధ తనకు ప్రత్యేకంగా తెలుసన్నారు. విమాన ప్రమాదం జరిగిన వెంటనే నేను సంఘటనా స్థలానికి చేరుకుని చర్యలు చేపట్టాం. ప్రమాదం స్థలాన్ని పరిశీలించాను. గుజరాత్ ప్రభుత్వం సహాయక చర్యలు చేపట్టింది. పౌర విమానయాన శాఖ ఈ అంశాన్ని సీరియస్‌గా తీసుకుందన్నారు. ఈ ఘటనపై ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మెడికల్, ఫోరెన్సిక్, టీమ్‌లతో పాటు ఐదుగురితో ఏఐబీ బృందాలను ఏర్పాటు చేశామన్నారు. బ్లాక్ బాక్స్‌ను ఇప్పటికే స్వాధీనం చేసుకున్నామని... అందులో ఉన్న సమాచారం కీలకంగా మారనుందని తెలిపారు. బ్లాక్ బాక్స్‌లో ఉన్న సమాచారం రానున్న రోజుల్లో కీలకమని చెప్పుకొచ్చారు. కేంద్ర హోంశాఖ కార్యదర్శి చైర్మన్ నేతృత్వంలో కమిటీ- వేసినట్లు- తెలిపారు. హోంశాఖ కార్యదర్శి, సివిల్ ఏవియేషన్ సెక్రటరీ, గుజరాత్ అధికారులు, పోలీసు కమిషనర్ అహ్మదాబాద్, స్పెషల్ డైరెక్టర్ ఐబీని ఈ కమిటీలో నియమించినట్లు చెప్పారు. విమానాశ్రయం నుంచి 2 కి.మీ దూరం వెళ్లిన తర్వాత.. 650 అడుగుల ఎత్తులో ఉన్నప్పుడే విమానం కూలిపోయినట్లు- పౌరవిమానయాన శాఖ కార్యదర్శి తెలిపారు. అహ్మదాబాద్ ఏటీసీకి పైలట్ మేడే కాల్ ఇచ్చారు. విమాన సిబ్బందిని ఏటీసీ సంప్రదించినా స్పందన రాలేదు. ప్రమాదం జరిగిన వెంటనే సహాయబృందాలు ఘటనాస్థలికి చేరాయి. రెండు గంటల్లో ఉన్నతాధికారుల బృందమంతా ఘటనాస్థలికి చేరుకుంది. గుజరాత్ ప్రభుత్వం తక్షణమే స్పందించి క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించింది. సాయంత్రం 6 గంటలయ్యేసరికి అగ్నిమాపక శాఖ మంటలార్పేసింది. ఎస్‌వోపీ ప్రకారం.. తక్షణమే విచారణకు ఆదేశాలు ఇచ్చాం అని ఆయన వివరించారు. అహ్మదాబాద్‌లో ఈనెల 12న జరిగిన ఎయిర్ ఇండియా విమాన ప్రమాద ఘటన యవత్ దేశాన్ని తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. ఈ ప్రమాదంలో మొత్తం 241 మంది ప్రాణాలు కోల్పోగా.. ఒక్కరు మాత్రం మృత్యుంజయుడిగా నిలిచాడు.

## హైటెక్స్‌లో సినీ సందడి


(మొదటి పేజీ తరువాయి)

సినీ, రాజకీయ ప్రముఖులు హాజరయ్యారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటి రెడ్డి వెంకటరెడ్డి, ఎఫ్‌డీసీ ఛైర్మన్, నిర్మాత దిల్‌రాజు, ఎఫ్‌డీసీ ఎండీ హరీశ్ జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకను ప్రారంభించారు. సినీ ప్రముఖులు బాలకృష్ణ, అల్లు అర్జున్, విజయ్ దేవరకొండ, నాగ్ అశ్విన్, సుకుమార్, మణితర్నం, సుహాసిని తదితరులు సందడి చేశారు. పలువురు విజేతలకు భట్టి విక్రమార్క, కోమటిరెడ్డి అవార్డులు అందజేశారు. ఉత్తమ హీరో అవార్డును పుష్పకు గాను హీరో అల్లు అర్జున్‌కు సిఎం రేవంత్ రెడ్డి అందించారు. మెమెంటోతో పాటు నగదు పరుస్కారం అందచేశారు. అలాగే బాలకృష్ణకు ఎన్టీఆర్ మెమోరియల్ అవార్డును అందచేశారు. ఈ సదర్భంగా అవార్డును అందించినందుకు అల్లు అర్జున, బాలకృష్ణలు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ పరంపర కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి సినీ ,రాజకీయ ప్రముఖులు భారీగా తరలి వచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి చీఫ్ గెస్ట్ గా హాజరయ్యారు. నేషనల్ అవార్డ్ విన్నార్ , 2024 పుష్ప 2కి బెస్ట్ యాక్టర్ గద్దర్ అవార్డ్ విన్నర్ అల్లు అర్జున్ కూడా అటెండ్ అయ్యారు. ఫంక్షన్ లోకి వస్తుండగా మీడియాతో అల్లు అర్జున్ పుష్ప స్టైల్ లో తగ్గేదేలే అంటూ సింబాలిక్ గా చూపించాడు. హీరోలు అల్లు అర్జున్, బాలకృష్ణ, విజయ్ దేవరకొండ, నిర్మాతలు దిల్ రాజ్, అల్లు అరవింద్, సీనియర్ హీరోయిన్స్ సుహాసినీ, జయసుధ, జయప్రద, సింగర్ సునీత, మంగ్లీ.,దర్శకులు రాజమౌళి, సుకుమార్, మురళీ మోహన్, కీరవాణి, సింగర్ రేవంత్ తదితరులు హాజరయ్యారు. ఈ వేడుక ప్రారంభమైన కొద్ది సేపటికి సీఎం రేవంత్ రెడ్డి హాజరయ్యారు. సీఎం రేవంత్ రెడ్డి, హీరో అల్లు అర్జున్ హాగ్ చేసుకోవడం ఈ కార్యక్రమంలో స్పెషల్ అట్రాక్షన్‌గా నిలిచింది. తమన్ మ్యూజిక్ షో, స్పెషల్ డాన్స్‌లు ఆకట్టుకున్నాయి. దేశ వ్యాప్తంగా తగ్గేదేలే డైలాగ్ ఎంత ఫేమస్ ప్రత్యేక చెప్పాల్సిన పనిలేదు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొలిసారి తెలుగు చలనచిత్ర పరిశ్రమకు తెలంగాణ ప్రభుత్వం అవార్డులు ప్రకటించిన సంగతి తెలిసిందే. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నంది అవార్డులు ఇవ్వగా 2014 నుంచి ఆ ప్రక్రియ ఆగిపోయింది. మళ్లీ 10 ఏండ్ల తర్వాత ఇప్పుడు గద్దర్ అవార్డ్స్ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పురస్కారాలను అందిస్తోంది. 2014 నుంచి 2024 వరకు అత్యుత్తమ ప్రదర్శన కనబర్చిన సినిమాలకు, నటు-లు, దర్శకులు, టెక్నిషియన్లకు ప్రభుత్వం అవార్డులను ప్రకటించిన సంగతి తెలిసిందే.. సీఎం రేవంత్ రెడ్డి ఉత్తమ నటీనటులకు అవార్డులు ప్రదానం చేసారు.

## మధ్యప్రదేశ్‌లో ఎన్‌కౌంటర్

**● నలుగురు మావోల మృతి**

**తొలి అక్షరం/భోపాల్,జూన్ 14:** మధ్యప్రదేశ్‌లోని బాలాఘాట్ జిల్లాలో శనివారం జరిగిన ఎన్‌కౌంటర్‌లో నలుగురు మావోయిస్టులు మృతి చెందారు. వీరిలో ముగ్గురు మహిళలు ఉన్నారని పోలీస్ ఉన్నతాధికారులు వెల్లడించారు. బాలాఘాట్ అటవీ ప్రాంతంలో మావోయిస్టులు ఉన్నారంటూ నిఘా వర్గాల నుంచి పోలీసులు, భద్రతా దళాలకు సమాచారం అందింది. దీంతో ఆ అటవీ ప్రాంతంలో వారు సంయుక్తంగా కూంబింగ్ నిర్వహించారు. ఆ క్రమంలో భద్రతా బలగాలను మావోయిస్టులు గమనించ డంతో.. వారిపైకి కాల్పులకు తెగబడ్డారు. దీంతో భద్రతా బలగాలు వెంటనే ఎదురు కాల్పులు జరిపాయి. మరోవైపు ఛత్తీస్‌గఢ్‌లోని అటవీ ప్రాంతంలో భద్రతా బలగాలు నిరంతరాయంగా కూంబింగ్ నిర్వహిస్తున్నాయి. భద్రతా బలగాలకు, మావోయిస్టులకు మధ్య జరిగిన ఎదురు కాల్పుల్లో వందల మంది మావోయిస్టులు మృతి చెందారు. వారిలో అగ్రనేతలు సైతం ఉన్నారు. అయితే ఈ కూబింగ్‌ను తట్టు-కోలేక కొందరు మావోయిస్టులు సరిహద్దు రాష్ట్రమైన మధ్యప్రదేశ్‌లోని పలు జిల్లాలోకి మావోయిస్టులు ప్రవేశించారంటూ నిఘా వర్గాల వద్ద స్పష్టమైన సమాచారం ఉన్నట్లు- తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ఆ యా జిల్లాల్లో భద్రతా బలగాలు కూంబింగ్ నిర్వహిస్తున్నాయి. ఇంకోవైపు 2026, మార్చి మాసాంతానికి దేశంలో మావోయి స్టులను నిర్మూలిస్తామని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా స్పష్టమైన ప్రకటన చేశారు. ఈ నేపథ్యంలో వారి నిర్మూలన కోసం కేంద్రం వ్యూహాత్మకంగా ఆడుగులు వేస్తోంది. అయితే తాము చర్చలకు సిద్ధమని ఈ



నేపథ్యంలో ఆపరేషన్ కగార్ ఆపాలంటూ మవోయిస్టులు చేసిన విన్నపాన్ని అటు- కేంద్ర ప్రభుత్వం కానీ ఇటు- ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం కానీ పరిగణలోకి తీసుకోకపోవడం గమనార్హం.

## జగన్‌తో మిలాఖత్ అయి కృష్ణా జలాల దోపిడీ

(మొదటి పేజీ తరువాయి)

హరీశ్ వాదనలు నిరాధారం, తప్పుదారి పట్టించేలా ఉన్నాయని మండిపడ్డారు. నదీ జలాల హక్కులపై తెలంగాణకు నష్టం చేసింది బీఆర్ఎస్సేనని ఆరోపించారు. పదేళ్ల పాలనా కాలంలో కృష్ణానది వాటాను కేవలం 299 టీఎంసీలకే పరిమితం చేశారు. బీఆర్ఎస్ హయాంలోనే ముచ్చు మర్రి, మాల్యాల నుంచి నీటిని తరలించారు. రాయలసీమ ఎత్తిపోతలపై అపెక్స్ కౌన్సిల్‌ను మీరెం దుకు సంప్రదించలేదు. ఏపీ..రోజూ 3 టీఎంసీలు మళ్లిస్తోంటే కేసీఆర్ చోద్యం చూశారు. జగన్, కేసీఆర్ మధ్య అవగాహనతోనే తెలంగాణ నీటిని ఏపీకి దోచిపెట్టారని ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఆరోపించారు. ఇవన్నీ కప్పిపుచ్చి బనకచర్ల ప్రాజెక్టు గురించి బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు చేసిన ఆరోపణలను చేయడాన్ని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తోసిపుచ్చారు. గోదావరి-బనకచర్ల ప్రాజెక్టుపై నిర్ణయాత్మకంగా వ్యవహరిస్తున్నామని ఆయన అన్నారు. జనవరి 22న కేంద్ర జలశక్తి, ఆర్థికశాఖ మంత్రులకు లేఖ రాశానని.. బనకచర్ల ప్రాజెక్టుపై అభ్యంతరాలు తెలిపినట్లు- పేర్కొన్నారు. బనకచర్ల ప్రాజెక్టుపై కాంగ్రెస్ మౌనం వహించలేదని.. ప్రాజెక్టుపై చట్టపరంగా ముందుకెళ్తున్నామని తెలిపారు. హరీశ్‌రావు వాదనలు నిరాధారం, తప్పుదారి పట్టించేలా ఉన్నాయని ఉత్తమ్ మండిపడ్డారు.

## వరుసగా రెండోరోజూ ఎఐజి ఆస్పత్రికి కెసిఆర్

(మొదటి పేజీ తరువాయి)

కేసీఆర్ ఉండనున్నారు. ప్రతీ రెండు నెలలకు ఒకసారి కేసీఆర్ ఆస్పత్రికి వెళ్లి వైద్య పరీక్షలు చేయించుకుంటారు. గతంలో యశోదా ఆస్పత్రికి కేసీఆర్ తరచుగా వెళ్తుండేవారు. అయితే ఈసారి గచ్చిబౌలిలోని ఏఐజీ ఆస్పత్రికి వెళ్లారు. నిన్న సాయంత్రం ఎర్రవల్లి ఫాంహౌస్‌లోని ఆయన నివాసం నుంచి హైదరాబాద్ వచ్చిన కేసీఆర్.. ఏఐజీ ఆస్పత్రికి వెళ్లి వైద్యులను సంప్రదించారు. మళ్లీ ఈరోజు కూడా రావాల్సిందిగా వైద్యులు సూచించారు. వైద్యుల సూచనల మేరకు నేడు ఆస్పత్రికి వెళ్లి ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. గడిచిన ఏడాదిన్నర కాలంగా కేసీఆర్ ఎర్రవల్లి ఫాంహౌస్‌లోని ఆయన నివాసంలోనే ఉంటున్నారు. అందుబాటు-లో ఉండాలని వైద్యులు చెప్పిన నేపథ్యంలో బంజారా హిల్స్‌లోని నందినగర్‌లోనే ఉండనున్నారు. ఇక కాళేశ్వరం కమిషన్ విచారణకు ఈనెల 11న మాజీ సీఎం హాజరైన విషయం తెలిసిందే. ఆ సమయంలో కూడా తనకు జలుబు ఉందని కమిషన్ చైర్మన్ పీసీ ఘోష్‌కు చెప్పారు. ఓపెన్ కోర్టులో విచారణ వద్దని కేసీఆర్ కోరగా.. ఆయన వినతిని పరిగణలోకి తీసుకున్న కమిషన్ చైర్మన్ బహిరంగ విచారణను రద్దు చేశారు. ఇండోర్‌లోనే కేసీఆర్‌ను కమిషన్ ముఖాముఖిగా విచారించింది. ఇక అప్పటి నుంచి కూడా అనారోగ్యంతో కేసీఆర్ బాధపడు తున్నారు. ఈ క్రమంలో వైద్యపరీక్షల నిమిత్తం గచ్చిబౌలిలోని ఏఐజీ ఆస్పత్రికి మాజీ సీఎం కేసీఆర్ వెళ్లారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంపై బిజెపికి ప్రేమ

**● మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి విమర్శలు**

**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్14:** కాంగ్రెస్, బిజెపిపై బిఆర్ఎస్ మాజీ మంత్రి నింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఫైరయ్యారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వానికి ముల్లుకుచ్చుకుంటే.. రాష్ట్ర బిజెపి నేతలకు నొప్పిలేస్తుందని అన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలు, ప్రాజెక్టులలో జరుగుతున్న నష్టాల మీద రాష్ట్ర బిజెపి నేతలు, ప్రజా ప్రతినిధులు, కేంద్ర ప్రభుత్వం స్పందించడం లేదని మండిపడ్డారు. ప్రాజెక్టుల్లో నష్టాలపై ఎలాంటి కమిషన్లు వేయదని.. విచారణ కూడా చేయదన్నారు. శ్రీశైలం సొరంగం కూలినా.. సుంకిశాల రిటైనింగ్ వాల్ కూలినా.. వట్టెం పంప్ హౌస్ మునిగినా.. కేంద్రం ఎందుకు కమిషన్లు పంపడం లేదని మాజీ మంత్రి ప్రశ్నించారు. వాటి మీద విచారణకు రాష్ట్ర బిజెపి నేతలు ఎందుకు డిమాండ్ చేయరని నిరంజన్ రెడ్డి నిలదీశారు.

## బనకచర్ల దోపిడీని అడ్డుకోవడంలో విఫలం

(మొదటి పేజీ తరువాయి)

జలాలను తరలించుకుపోవడానికి బనకచర్ల అలా ఉపయోగపడుతుందని మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. గోదావరి-బనకచర్ల లింక్ ప్రాజెక్ట్‌పై హరీశ్‌రావు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. బనకచర్ల ప్రాజెక్టు విషయంలో ఏపీ ప్రభుత్వం ముందుకెళ్తుంటే తెలంగాణ సీఎం, నీటిపారుదలశాఖ మంత్రి ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. బనకచర్ల ప్రాజెక్టు ఏపీ ప్రభుత్వం నిర్మిస్తుంటే.. మన ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు ఉంది. ఇప్పటికైనా కళ్లు తెరవండి. ఇంకా ఎక్కువ నష్టం జరగక ముందే గోదావరి-బనకచర్లను అడ్డుకోండి. కాంగ్రెస్ ప్రభుత్వం చేసే ఏ పోరాటానికైనా మేం మద్దతిస్తాం. మీరు ముందుకు రాకపోతే భారాస పెద్ద ఎత్తున పోరాటం చేస్తుందని హరీశ్‌రావు తెలిపారు. ఏపీ ప్రభుత్వం ఈ నెలాఖరుకు టెండర్లు పిలిచేందుకు సన్నద్ధమవుతుంటే రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నిద్రపోతోంది. ఇరిగేషన్ శాఖామంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఉత్తుత్తి మాటలు మాట్లాడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్ష సమావేశం పెట్టడానికి రావట్లేదు. కేటీఆర్, ప్రతిపక్ష నేతలపై ఎలా కేసులు పెట్టాలనే దానిపైనే ప్రభుత్వానికి ధ్యాస తప్ప మరోటి లేదన్నారు. రాష్ట్ర ప్రయోజనాలు కాపాడాలనే ఆలోచన ఈ ప్రభుత్వానికి లేదు. గత రెండు కేంద్ర బడ్జెట్లు చూస్తే ఆంధ్రప్రదేశ్‌కు నిధుల వరద.. తెలంగాణకు గుండు సున్నా. నిధులు ఆంధ్రాకే, నదులు ఆంధ్రాకే.. తెలంగాణకు సున్నా.. ఇదీ దిల్లీ పాలకుల వైఖరి అని విమర్శలు చేశారు. నిధుల్లో, నదుల్లో తెలంగాణకు అన్యాయం జరిగినా ఈ రాష్ట్రంలో ఉన్న 8మంది కాంగ్రెస్ ఎంపీలు, 8 మంది భాజపా ఎంపీలు నోరు విప్పడం లేదు. రాష్టానికి చెందిన ఇద్దరు కేంద్ర మంత్రుల నుంచి ఎలాంటి స్పందన లేదు. గోదావరి- బనకచర్లకు కేంద్రంలోని భాజపా ప్రభుత్వం నిధులు ఇచ్చి సహకరిస్తోంది. తెలంగాణ భవిష్యత్తును ప్రశ్నార్థకం చేసే హక్కు మీకు ఎవరు ఇచ్చారు. 2 టీఎంసీల బాబ్లీ నీటి కోసం చంద్రబాబు 2008లో పెద్ద పోరాటం చేశారు. 200 టీఎంసీలతో అక్రమ ప్రాజెక్టు కడుతుంటే తెలంగాణ ప్రభుత్వం ఎంత పోరాటం చేయాలి. రాజకీయాల కంటే రాష్ట్ర భవిష్యత్తే భారాసకు ముఖ్యం అన్నారు.

## ఆధార్ అప్‌డేట్ గడువు పొడిగింపు




**తొలి అక్షరం/న్యూఢిల్లీ,జూన్ 14:** ఆధార్ అప్‌డేట్ చేసుకునే వారికి భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ ఉడాయ్ మరోమారు వెసలుబాటు కల్పించింది. ఆధార్ అప్‌డేట్ చేసుకునేందుకు ఇచ్చిన గడువును మరోసారి పొడిగిస్తున్నట్లు ప్రకటించింది. సంబంధిత డాక్యుమెంట్లను ఉచితంగా అప్‌లోడ్ చేసుకునేందుకు ఇచ్చిన గడువు జూన్ 14వ తేదీతో..ముగియనుండగా ఉడాయ్ ఈ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఎక్స్ ఖాతా వేదికగా శనివారం వెల్లడించింది. ఈ నిర్ణయం వల్ల లక్షలాది మంది ప్రజలకు ప్రయోజనం చేకూరుతోందని స్పష్టం చేసింది. మై ఆధార్ పోర్టల్ ద్వారా ఉచితంగా ఈ డాక్యుమెంట్లను అప్ లోడ్ చేసుకోవచ్చు. ఆధార్ డేటాబేస్‌లో ప్రస్తుతం.. కచ్చితమైన సమాచారాన్ని ఉంచేందుకు ఆధార్ హోల్డర్లకు ఉడాయ్ ఈ అవకాశం కల్పిస్తోంది. గుర్తింపు పొందిన ఆధారాలు, చిరునామాకు సంబంధించిన పత్రాలను ఆన్‌లైన్‌లో ఉచితంగా అప్‌డేట్ చేసుకునేందుకు అనుమతిస్తోంది. వివాహం కావడం.. ఉన్నత చదువులు, తదితర కారణాల వల్ల కొందరు వేర్వేరు ప్రదేశాలకు మారుతూంటారు. అలాంటి వారికి ఇది ఉపయుక్తంగా ఉండనుంది. మరోవైపు ఆధార్ తీసుకుని పదేళ్లు పూర్తయ్యి ఉంటుందో వారు కూడా తమ వివరాలను అప్‌డేట్ చేసుకోవాలని గతంలో ఉడయ్ సూచించిన సంగతి తెలిసిందే.


# షాద్ నగర్ మార్షల్ ఆర్ట్స్ అధ్యక్షునిగా న్యూ పవర్ కుంగ్ ఫు అకాడమీ మాస్టర్ అహ్మద్ ఖాన్




**తొలి అక్షరం/షాద్ నగర్, జూన్ 14:** భారతదేశం లోనే ప్రసిద్ధి చెందిన ఆల్ స్టైల్ మార్షల్ ఆర్ట్స్ ఆర్గనైజషన్ అఫ్ ఇండియా లో సభ్యత్వం పొందిన రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ న్యూ పవర్ కుంగ్ ఫు అకాడమీ మాస్టర్ అహ్మద్ ఖాన్. హైదరాబాద్ లో జరిగిన ఆల్ స్టైల్ మార్షల్ ఆర్ట్స్ ఆర్గనైజషన్ అఫ్ ఇండియా ఆల్ మాస్టర్స్ జనరల్ బాడీ మీటింగ్ లో షాద్ నగర్ లో తన మార్షల్ ఆర్ట్స్ కుంగ్ ఫు తో ఎంతోమంది చిన్నారులు, పెద్దలను కుంగ్ ఫు లో నైపుణ్యం, అవగాహన కల్పిస్తున్న న్యూ పవర్ కుంగ్ ఫు అకాడమీ మాస్టర్ అహ్మద్ ఖాన్ ను ఆర్గనైజషన్ లో మెంబెర్ షిప్ అందచేశారు.అదేవిదంగా షాద్ నగర్ పట్టణ మార్షల్ ఆర్ట్స్ ఆర్గనైజషన్ అధ్యక్షునిగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మాస్టర్ అహ్మద్ ఖాన్ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి నాకు బాధ్యతలు అప్పగించిన ఆర్గనైజషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఇందిరమ్మ ఇండ్ల పథకం మంజూరు పత్రాల పంపిణీ

- ముఖ్య అతిధిగా డిప్యూటీ స్పీకర్, డోర్నకల్ శాసనసభ్యులు రామచంద్రునాయక్





**తొలి అక్షరం/దంతాలపల్లి జూన్ 14:** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ఆదేశాల మేరకు అమలవుతున్న ఇందిరమ్మ ఇండ్లు పథకం కింద మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమం శనివారం రోజు దంతాలపల్లి మండలంలోని పెద్దముప్పారం గ్రామంలో నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ స్పీకర్, డోర్నకల్ శాసనసభ్యులు రామచంద్రునాయక్ ముఖ్య అతిథిగా హాజరై, లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల పథకం మంజూరు పత్రాలను స్వయంగా అందజేశారు.ఆయన మాట్లా డుతూ "ఇందిరమ్మ ఇండ్లు పథకం కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయ దృక్పథానికి ప్రతీక, గృహ హక్కు ప్రతి పేద కుటుంబానికి చేరాలన్నదే ప్రభుత్వం సంకల్పం అని ఇది మాజీ ప్రధాని ఇందిరా గాంధీ కల అని కాంగ్రెస్ ప్రభుత్వం ఈ కలను నిజం చేస్తోంది," అని పేర్కొన్నారు.ఎమ్మెల్యే రామ చంద్రునాయక్ లబ్ధిదారుల దరఖాస్తులను పరిశీలించి, గ్రామస్థుల సమస్యలను సమీక్షించడం ద్వారా ప్రజలకు దగ్గరయ్యారు ఈ పథకం కింద వందలాది కుటుంబాలు సొంత ఇంటి కలను నెరవేర్చు కోవటం పట్ల ఆనందాన్ని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ స్థానిక నాయకులు గురుపాల్ రెడ్డి, నవీన్ రెడ్డి,హరికృష్ణ, మండల అధ్యక్షులు, AMC వైస్ చైర్మన్ బట్టు నాయక్, pacs చైర్మన్ సంపేట రాము,తహసీల్దార్ సునీల్ కుమార్ రెడ్డి, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నెక్కొండలో నూతనంగా ఏర్పాటు చేసిన మోంటిస్సోరి హైస్కూల్

- ప్రారంభించిన నర్సంపేట నియోజకవర్గ శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి



**తొలి అక్షరం/నెక్కొండ జూన్ 14:** వరంగల్ జిల్లా నెక్కొండ పట్టణం రామాలయం వీధిలో తాటిపత్రి అంజన్ రెడ్డి, టీ మధుకర్ రెడ్డి, ఆనంద్ రావుల నూతనంగాఏర్పాటు చేసిన మోంటిస్సోరి హైస్కూల్ ప్రారంభించిన నర్సంపేట శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి, ఈ కార్యక్రమం లో నియోజకవర్గ టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు బక్కి అశోక్,పట్టణ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్,రామాలయం కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొల్లి వెంకట సుబ్బా రెడ్డి, ఇదునూరి సాయికృష్ణ,మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పోలిశెట్టి బాను,నర్సంపేట కోర్టు ఏ జి పి బండి శివ, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సింగం ప్రశాంత్, ఓబీసీ మండల అధ్యక్షులు మాదాటి శ్రీనివాస్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు తాటిపత్రి నాగేంద్రమ్మ,మహిళా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రామరపు శిరీష రాము,నెక్కొండ మైనారిటీ నాయకులు షైక్ షబ్బీర్ మహ్మద్,అన్వర్, అమీన్పేట మాజీ సర్పంచ్ గరికపాటి హనుమంతరావు, రెడ్లవాడ మాజీ ఉపసర్పంచ్ బర్ల వీరభద్రం, చల్లా పాపిరెడ్డి,మాజీ వార్డ్ మెంబర్ ఇదునూరి దిలీప్, రామాలయం డైరెక్టర్ కొత్త కొండ గణేష్, పత్తిపాక గ్రామ పార్టీ అధ్యక్షులు ఉసిల్ల పాటి రాజు, వనం యాకంతం,మహమ్మద్ ఆఫ్జల్ మహమ్మద్ పాషా తదితరులు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.



# పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

- అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు అందిస్తాం: ఎమ్మెల్యే దొంతి



**తొలి అక్షరం/నెక్కొండ జూన్ 14:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో పండుగ వాతావరణం కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్లు కార్యక్రమాన్ని భూమి పూజ చేసి ప్రారంభించిన నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం అన్నారు. అర్హులందరికీ తప్పకుండా ఇందిరమ్మ ఇండ్లను అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, నర్సంపేట కోర్టు ఏజీపీ అడ్వకేట్ బండి శివకుమార్, రామాలయం కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, ఆంజనేయస్వామి దేవాలయ చైర్మన్ బెజ్జంకి వెంకటేశ్వర్లు,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సాయి కృష్ణ, కుసుమ చెన్నకేశవులు, కొల్లి వెంకటసుబ్బారెడ్డి, మండల ఉపాధ్యక్షులు పోలిశెట్టి భాను,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్,మార్కెట్ డైరెక్టర్లు రావుల మహిపాల్ రెడ్డి, బొమ్మెర బోయిన రమేష్, ఎండి ఖలీల్,దొడ్డ విజయ్,గుంటుపల్లి ప్రభాకర్ రావు,మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రామారావు శిరీష రాము, గంధం సుజాత రాజు,చల్ల పాపిరెడ్డి షేక్ షబ్బీర్ ఎండి అన్వర్ ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు లావుడియా తిరుమల్ మండల కాంగ్రెస్ నాయకులు ఆవుల శ్రీనివాస్యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు ముద్ర బోయన శ్రీకాంత్ ఈదునూరి దిలీప్, సంగని వెంకన్న ఈదునూరి ప్రభాకర్, వనం ఏకాంతం, తాళ్లపల్లి భాస్కర్,కొత్తకొండ గణేష్ బండి శ్రీనివాస్ వడ్డే సూర్యనారాయణ వడ్డే సంతోశ్ రావుల నరసింహారెడ్డి కొంగర దినేష్ కక్కర్ల ఐలయ్య దుర్గాల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# నెక్కొండ మండల ఆర్యవైశ్య సంఘం ఎన్నిక

- అధ్యక్షుడిగా తాటిపల్లి శివకుమార్, ప్రధాన కార్యదర్శిగా భూపతి వీరన్న





**తొలి అక్షరం/నెక్కొండ జూన్ 14:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల ఆర్యవైశ్య సంఘం ఎన్నికలు ఆర్యవైశ్య సంఘం ముఖ్య నాయకులు పిఎసిఎస్ చైర్మన్ మారం రాము, జిల్లా ఉపాధ్యక్షుడు గోరంట్ల వెంకటనారాయణ, జిల్లా కార్యదర్శి దేసూ లక్ష్మణ్, ల సమక్షంలో ఎన్నికలు ప్రశాంతంగా ఏకగ్రీవంగా జరిగాయి. ఎన్నికలను ఆర్యవైశ్య సీనియర్ నేతలు తాళ్లూరి వెంకటేశ్వర్లు, గన్ను సత్యం నంగునూరు శివయ్య, దొడ్డ విజయ్, తాళ్లూరు నరసింహ స్వామి, ల ఆధ్వర్యంలో జరగగ మండల కమిటీ అధ్యక్షుడిగా తాటిపల్లి శివకుమార్, నెక్కొండ, ఉపాధ్యక్షులు 1 వేంశెట్టి శ్రీహరి , పెద్ద కోరుపోలు, 2 మా శెట్టి యాదగిరి తోపనపల్లి, 3 కిరణ్ రెడ్లవాడ, ప్రధాన కార్యదర్శిగా భూపతి వీరన్న నెక్కొండ, సహాయ కార్యదర్శిగా బొల్లం యాకయ్య చిన్న కొరుపోలు, కోశాధికారిగా ఇమ్మడి శ్రీనివాస్ చంద్రుగొండ, మండల కార్యవర్గ సభ్యులుగా వేములపల్లి వీరన్న దీక్షకుంట, బెలిదే రమేష్ ముదిగొండ, సమ్మయ్య గుండ్లపల్లి, గాందే కృష్ణమూర్తి బంజారా పల్లి, చిదురాల నరేష్ అలంకానిపేట, గంప కుమారయ్యా నాగారం, వీరందరూ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు తాటిపల్లి శివకుమార్ కార్యదర్శి భూపతి వీరన్న మాట్లాడుతూ సంఘ అభివృద్ధి కోసం అందరి సహకారం తీసుకొని ముందుకు వెళ్తామని మాకు బాధ్యతలు అప్పగించడంలో సహాయ సహకారాలు అందించిన పి ఎస్ సి ఎస్ చైర్మన్ మారం రాము,తాలూరి నర్సింహులు, దొడ్డ విజయ్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మాపైన నమ్మకాన్ని ఉంచిన అందరి ఆశీస్సులతో కమ్యూనిటీ అభివృద్ధి కోసం కృషి చేస్తామని వారు తెలిపారు. గన్ను కృష్ణ, తాలూరి లక్ష్మయ్య,, గన్ను రాము, డిష్ రాజు, దొడ్డ నగేష్, నంగునూరు వెంకన్న, అశోక్ ,తాలూరి కృష్ణ, మోహన్, బొల్లం చందు, ఇమ్మడి ఉపేందర్,పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు ప్రతి పేద వాడి ఆత్మ గౌరవానికి ప్రతీక: ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



**తొలి అక్షరం/కాజీపేట:** కాజిపేట పట్టణ పరిధిలో ని బాపూజీ నగర్, బోడగుట్ట ప్రాంతాలలో ఇంద్రమ్మ ఇల్ల నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేసి నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులందరికీ ఇండ్లు మంజూరు చేస్తామని దరఖాస్తు చేసిన ప్రతి ఒక్కరిని పరిశీలించి నిజమైన అర్హులైన వారికి ఇల్లు అందేలా అధికార యంత్రాంగాన్ని ప్రత్యేకంగా నియమిస్తున్నామని తెలిపారు. నిర్మాణాలలో నాణ్యతకు ఎలాంటి రాజీ లేకుండా పర్యవేక్షణ కొనసాగుతుందని అర్హులకే మొదట ప్రాధాన్యత ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో 62,63 డివిజన్ కార్పొ రేటర్లు జక్కుల రవీందర్ యాదవ్, సయ్యద్ విజయశ్రీ రజాలి, మాజీ కార్పొరేటర్ రాంబాబు, డివిజన్ అధ్యక్షులు షేక్ అస్గర్, నాయకులు సీరియల్ లారెన్స్, ఇప్ప శ్రీకాంత్, దొంగల కుమార్, తమ్మిడి మానస, మధు నాయకులు కార్యకర్తలు కాలనీవాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





# అక్కిరెడ్డి రామలింగారెడ్డి మొదటి వర్ధంతి

- పాల్గొన్న డిప్యూటీ స్పీకర్, డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ రామచంద్రునాయక్

**తొలి అక్షరం/దంతాలపల్లి జూన్ 14:** దంతాలపల్లిలోని రామానుజపురం గ్రామంలో అక్కిరెడ్డి రామలింగారెడ్డి మొదటి వర్ధంతి కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర శాసనసభ డిప్యూటీ స్పీకర్, డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ రామచంద్రునాయక్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రునాయక్, రామలింగారెడ్డి సేవలను గుర్తు చేసుకుంటూ ఆయన ప్రజల పట్ల చూపిన ప్రేమ, సేవాభావం చిరస్మరణీయమని కొనియాడారు. "సామాజిక సమానత్వం, ప్రజల సంక్షేమం కోసం ఆయన నిబద్ధత యువతకు మార్గదర్శకంగా నిలవాలి," అని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు,మండల నాయకులు, గ్రామ ప్రజలు, కుటుంబ సభ్యులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# నూతన మాంటిస్సోరి హైస్కూల్ ప్రారంభం

- ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేసిన పిఎసిఎస్ చైర్మన్ మారం రాము







**తొలి అక్షరం/నెక్కొండ జూన్14:** వరంగల్ జిల్లా నెక్కొండ పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసినటువంటి మాంటిస్సోరి హై స్కూల్ ని ప్రారంభించిన సొసైటీ చైర్మన్ మారం రాము, మాంటిస్సోరి హై స్కూల్ యాజమాన్యం అయిన టి అంజన్ రెడ్డి, కే మధుకర్ రెడ్డి ఏ ఆనందరావు లతో ప్రారంభించడం జరిగింది, ఈ ప్రారంభోత్సవంలో పాల్గొన్న అడ్వకేట్ కొమ్ము రమేష్ యాదవ్, తాటిపెల్లి శివకుమార్, రావుల భాస్కర్ రెడ్డి, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈదునూరి యాకయ్య, మాజీ ఉపసర్పంచ్ దేవనబోయిన వీరభద్రయ్య, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఈదునూరి వెంకన్న, పాకలపాటి రవిబాబు, చెరుకు వెంకటాద్రి, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# జూదం ఆడుతున్న పలువురు పట్టివేత

**తొలి అక్షరం/పాపన్నపేట జూన్ 14:** మండల పరిధి నాగ్సాన్ పల్లి శివారులో జూదం ఆడుతున్న పలువురిని శనివారం అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.నాగ్సాన్ పల్లి శివారులో పలువురు వ్యక్తులు జూదం ఆడుతున్నట్లు సమాచారం రావడంతో టాస్క్ ఫోర్స్ పోలీసులు, స్థానిక పోలీసులు రైడ్ చేయగా జూదం ఆడుతున్న 13 మందిని అదుపులోకి తీసుకొని వారి నుండి రూ.14,330నగదు, 3ఫోన్లు, స్వాధీనం చేసుకుని ఠాణాకు తరలించినట్లు చెప్పారు.సీసీఎస్ ఇన్ స్పెక్టర్ రాజారెడ్డి, కానిస్టేబుళ్లు, తదితరులున్నారు.

# హెూటల్ వందన గ్రాండ్ ప్రారంభోత్సవంలో టిజెయు జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 14:** యాదాద్రిలో నూతనంగా ఏర్పాటుచేసిన హెూటల్ వందన గ్రాండ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ జర్నలిస్టు యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా అనంతరం యాజమాన్యానికి శు భాకాంక్షలు తెలిపారు. వారితోపాటు జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకన్న కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్, అశోక్ మరియు జర్నలిస్టులు సత్యం రమేష్ తదితరులు పాల్గొన్నారు.





## మాజీ మంత్రికి బహుజన వాది డాక్టర్ వివేక్ పరామర్శ

**తొలి అక్షరం/మరిపెడ జూన్ 14:** గత కొన్ని రోజులుగా మోకాళ్ళ నొప్పులతో బాధపడుతూ ఇటీవల మోకాళ్ళ ఆపరేషన్ చేయించుకున్న మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ ని హైదరాబాద్ లో వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి వారి ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకున్న బహుజన వాది డి ఎస్ ఎఫ్ ఐ జాతీయ కన్వీనర్ డాక్టర్ వివేక్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో డోర్నకల్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా ప్రాతినిథ్యం వహించి అలాగే 2019 లో బిఆర్ఎస్ పార్టీలో ఎమ్మెల్సీగా రాష్ట్ర మంత్రిగా ప్రాతినిధ్యం వహించి అందరితో కల గొలుపు గా ఉంటూ అన్ని రాజకీయ నాయకుల పార్టీల మనసు గెలుచుకున్నటువంటి వ్యక్తిగా అజాతశత్రువు గా సత్యవతి రాథోడ్ మిగిలిపోతారు అన్నారు త్వరలో కోలుకొని ప్రజాక్షేత్రంలోకి రావాలని, ప్రజల సమస్యలకి పై పోరాడాలి అని ఈ సందర్భంగా వారు కోరారు

## బెల్టుషాపులకు కాటన్ల కొద్ది కింగ్ ఫిషర్ బీర్లు తాగడానికి వచ్చే వారికి ఇవ్వనీ వైన్స్ సిబ్బంది




**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా:** మోటాకోండుర్ మండలం ముత్తిరెడ్డిగూడెం గ్రామంలోని వైన్స్ యాజమాన్యాలు కింగ్ ఫిషర్ బీర్లను తాగటానికి ప్రతక్షంగా వచ్చే కొనుగోలు దారులకు ఇవ్వకుండా బెదిరిస్తూ.. మీకు దిక్కున్న చోట చెప్పుకొండి అంటూ బెల్టుషాపులకు కాటన్ల కొద్ది కింగ్ ఫిషర్ బీర్లను సరఫరాను చేస్తున్నారు అని కొనుగోలు దారులు ఆరోపిస్తున్నారు. ఆబ్కారీ శాఖ ఉన్నదా!నీదుర పోతుందా అంటున్న కొనుగోలుదారులు, ముత్తిరెడ్డిగూడెం గ్రామ ప్రజలు.ఇకనైనా ఆబ్కారీ శాఖ నిద్రమత్తును వదిలించుకుని కొనుగోలు దారులకు అందెవిధంగా చూడాలని కోరుతున్నారు.

## మృతురాలు వస్తుపుల ముత్తమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించి 50కిలోల బియ్యం అందచేసిన సిపిఎం నాయకులు




**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 14:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెర్ల గ్రామంలో ఇటీవల మృతి చెందిన వస్తుపుల ముత్తమ్మ కుటుంబ సభ్యులను సిపిఎం పార్టీ నాయకులు పరామర్శించి 50 కేజీల బియ్యాన్ని వారికి అందజేశారు. కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు.మాజీ సర్పంచ్ వంటిపెంటి గోపాల్ రెడ్డి , సిపిఎం గ్రామశాఖ కార్యదర్శి గునవేణి స్వామి యాదవ్ ,సిపిఎం నాయకులు నాయిని రాంరెడ్డి , సంఘపాక స్వామి , నోముల మల్లయ్య గౌడ్ , నాయిని యాదిరెడ్డి , జమ్ముల శ్రీనివాస్ రెడ్డి , నాయిని కృష్ణారెడ్డి , కొమ్ము ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## వితంతువులకు ప్రభుత్వ సహాయం:ఎమ్మార్వో లావణ్య

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 14:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం వితంతువులు నేషనల్ ఫ్యామిలీ బెనిఫిట్ స్కీమ్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మార్వో వి లావణ్య కోరారు. ఏప్రిల్ 2017 తర్వాత భర్త చనిపోయిన వితంతువులు భర్త డెత్ సర్టిఫికేట్, రేషన్ కార్డు, ఆధార్ కార్డు, బ్యాంకు అకౌంటుతో మీ సేవా కేంద్రంలో అప్లై చేయాలని అన్నారు.ఆ ఫారంను తహసీల్దార్ కార్యాలయంలో సమర్పిస్తే వారి అకౌంట్లో ప్రభుత్వం 20 వేల రూపాయలు జమచేస్తుంది అని చెప్పారు.

## లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల పట్టాల పంపిణీ



**తొలి అక్షరం/మరిపెడ జూన్ 14:** మహబూబాద్ జిల్లా మరిపెడ మండలంలోని లక్ష్మ తండా గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్లు పథకం కింద లబ్ధిదారులకు మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి ప్రధాన అతిథిగా హాజరైన తెలంగాణ ప్రభుత్వ డిప్యూటీ స్పీకర్, డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ రామచంద్రునాయక్ కొబ్బరికాయ కొట్టి ఇండ్ల నిర్మాణ పనులకు శుభారంభం చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ రామచంద్రునాయక్ మాట్లాడుతూ ు "ఇందిరమ్మ ఇండ్లు పథకం ద్వారా సామాజిక న్యాయం మరియు గృహ న్యాయాన్ని తెలంగాణ ప్రభుత్వం కట్టుబాటుగా అమలు చేస్తోంది. గడచిన ప్రభుత్వం కాలంలో విరమించిపోయిన గృహ నిర్మాణ కార్యక్రమాలను తిరిగి ప్రారంభించి, పేదవారికి తలదాచుకునే ఇల్లు కలిగించే దిశగా కృషి చేస్తున్నాం," అని అన్నారు అలాగే, "ప్రభుత్వం ఆదివాసీల, దళితుల, వెనుకబడిన తరగతుల సంక్షేమం పట్ల పూర్తిగా కట్టుబడి ఉంది. 'జై బాపూ – జై భీమ్ – జై జగత్' అనే నినాదం మేరకు సమానత్వం, సామాజిక న్యాయం కోసం పాటుపడతాం," అని తెలిపారు కార్యక్రమంలో స్థానిక మరిపెడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెండ్లి రఘువీరారెడ్డి రవి తదితరులు ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆకాల మరణం చెందిన ఆవనగంటి నరేష్ కుటుంబానికి 10 వేల ఆర్థిక సహాయం

**● అందించిన కేహెచ్ఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరిదిప్ రెడ్డి**




**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 14:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం)మండలం కూరెళ్ళ గ్రామంలో యువకుడు ఆవనగంటి నరేష్ అకస్మిత అకాల మరణం జరిగింది. వారి కుటుంబానికి కె హెచ్ ఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరిదిపి రెడ్డి సహకారంతో కూరెళ్ల తాజామాజీ సర్పంచ్ భాష బోయిన ఉప్పలయ్య ఆధ్వర్యంలో 10,000 రూపాయలు ఆర్థిక సాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ గ్రామ శాఖ అధ్యక్ష కార్యదర్శులు ఎరుకల స్వామి గౌడ్, గడ్డం అశోక్, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వేముల బిక్షం, కాంగ్రెస్ గ్రామ శాఖ కార్యదర్శి ఘనగాని శ్రీనివాస్, నాయకులు నెమ్మాని బిక్షం, భాష బోయిన యాద మల్లయ్య, పాండు, నరేష్, శంకరయ్య, బుగ్గయ్య, బూరుగు భాషయ్య, నర్రముల నరసయ్య, జంజీరాల సోమయ్య, ఆవనగంటి సోమయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పోలీసులకు పిర్యాదు చేసిన మృతుడు గంధమల్ల రవి భార్య నవిత






తేది: 14-06-2025
... DCP,
యాదాద్రి భువనగిరి ...
(A. SANJEEVA REDDY)
Dcc president
Yadadri Bhongiri Dist
G. Madhusudan Reddy
Mother Dairy Chairman
Yellemula Sanjeeva Reddy
pcc Senior leader

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 14:** మృతుడు గంధమల్ల రవి భార్య" నవిత పిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి భువనగిరి ఏరియా ఆస్పత్రిలో పోస్టుమార్టం నిర్వహించారు.రవి మృతికి బీర్ల ఐలయ్యకి ఎలాంటి సంబంధం లేదని తేల్చి చెప్పిన రవి భార్య నవిత. పోస్టుమార్టం అయ్యేవరకు ప్రభుత్వ ఆస్పత్రిలో ఉండి మృతదేహాన్ని సొంత అంబులెన్స్ లో ఇంటికి తరలించిన బీర్ల అయిలయ్య.రాత్రి జరిగిన సంఘటన తెలుసుకొని చివరి అవకాశం కోసం సొంత అంబులెన్స్ లో ప్రభుత్వ ఆస్పత్రికి తరలింపు చేసిన బీర్ల అయిలయ్యపై తప్పుడు ప్రచారాలు మానుకోవాలని కాంగ్రెస్ నాయకుల డిమాండ్. ఆర్థిక ఇబ్బందుల వల్ల మా కుటుంబ పోషణ భారంగా మారిందని,రవి ఊర్లో అప్పులు చేశాడాని, ప్రవేట్ సంస్థ నుంచి హోమ్ లోన్ తీసుకున్నాడని, అప్పులకు వడ్డీలు పెరుగుతున్నయని,కిస్తీలు కట్టాలని సంస్థ నుంచి ఫోర్స్ ఎక్కువైందని అందుకే మనస్తాపానికి,మానసిక ఒత్తిడికి గురయ్యాడని, ఆర్థిక ఇబ్బందులే రవి ఆత్మహత్యకు కారణమని తన భార్య నవిత ఫిర్యాదులో పేర్కొంది. రాజకీయంగా ఎదుర్కోలేక కొందరు నాయకులు సోషల్ మీడియాలో తప్పుడు కథనాలను ప్రచారం చేస్తూ పబ్బం గడుపుకుంటున్నారు. రవి మృతికి బీర్ల ఐలయ్యకి ఎలాంటి సంబంధం లేదని తేల్చి చెప్పిన రవి భార్య నవిత.

## హెూటల్ వందన గ్రాండ్ ప్రారంభించిన గ్రంధాల చైర్మన్ అవేస్ చిస్తి




**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 14:** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలో కోర్టు ఎదురుగా శనివారం రోజున నూతనంగా ఏర్పాటు చేసిన హెూటల్ వందన గ్రాండ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ మహ్మద్ అవేస్ చిస్తి, ఆలేరు తాజామాజీ శాసనసభ్యురాలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి కలిసి రెడ్డ్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. వారు మాట్లాడుతూ నాణ్యమైన రుచికరమైన భోజనం పట్టణ మరియు జిల్లా ప్రజల మరియు ప్రయాణికులకు అందించాలని అన్నారు. అనంతరం యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వందన హెూటల్ యజమానులు మహిపాల్ రెడ్డి, జయపాల్ రెడ్డి, రమేష్, శ్రీనివాస్ రెడ్డి, స్థానిక న్యాయవాదులు, వివిధ పార్టీల నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో మృతి చెందిన బానోత్ బద్రు నాయక్

**● బద్రు నాయక్ మృతదేహానికి దేహానికి పూలమాలవేసి నివాళు లర్పించిన డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యా నాయక్, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు**



**తొలి అక్షరం/మరిపెడ జూన్ 14:**మహబూబాద్ జిల్లా మరిపెడ మండలం బీచ్ రాజు పల్లి గ్రామపంచాయతీ పరిధిలోని జరూపుల తండా గ్రామానికి చెందిన భానోత్ బద్రు నాయక్ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు గ్రామ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యా నాయక్ మరియు మహబూబాద్ జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు వెంటనే మృతుడి నివాసానికి చేరుకొని వారి పార్థీవ దేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు అలాగే కుటుంబానికి అండగా ఉంటాం అధైర్య పడొద్దు అంటూ కుటుంబ సభ్యులకు భరోసానిచ్చారు ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ నాది కృష్ణ బి రామారావు రమేష్ శంకర్ సురేష్ రామ్ కిషన్ రవి రామన్న దేవేందర్ తదితరులు పాల్గొన్నారు

## గంధమల్ల రవి కుంటుబానికి రూ. 5 కోట్లు నష్టపరిహారం చెల్లించాలి

**● బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పాపట్ల నరహరి డిమాండ్**




**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 14:** ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య వ్యక్తిగత కార్యదర్శి గంధమల్ల రవి ఆత్మహత్య పట్ల సమగ్ర విచారణ చేపట్టాలని బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పాపట్ల నరహరి డిమాండ్ చేశారు. ఆయన ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన ఘటనను పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని అన్నారు. ఆయన ఎందుకు ఉరివేసుకోవాల్సి వచ్చిందో అర్థం కావడం లేదు. రాత్రికి రాత్రి మృత దేహాన్ని తహసీల్దార్ తో పంచనామా చేయించడమెంటని అన్నారు. అధికారులు, పోలీసులపై ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ఒత్తిడి తీసుకువచ్చారని తమకు సమాచారం ఉందని అన్నారు. రాత్రికి రాత్రే మృత దేహాన్ని భువనగిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం పట్ల బీర్ల అయిలయ్య సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఇది ఆత్మహత్య నా.. హత్య నా అధికారులు విచారణ చేపట్టాలని నిగ్గు తేల్చాలని అన్నారు. దీనిపై సమగ్ర విచారణ జరపాలని ప్రభుత్వాన్ని డిమాండు చేశారు. ఆయన కుటుంబానికి రూ. 5 కోట్లు నష్టపరిహారం చెల్లించాలి, మృతుడు కూతుర్ల చదువు, వివాహం బాధ్యతను ఎమ్మెల్యే తీసుకోవాలని కోరారు. మదర్ డెయిరీ మాజీ డైరెక్టర్ ఒగ్గు బిక్షపతి, నాయకులు సయ్యద్ బాబా, పెరబోయిన సత్యనారాయణ, కొన్యాల నరసింహ రెడ్డి, గ్యదపాక క్రాంతి, సారాజి రాజేష్, దావూద్, యాకుబ్, దండెబోయిన వీరేష్, వాసం రమేష్, లింగం, ఉపేందర్ నాయక్ పాల్గొన్నారు.

## చండీయాగమును విజయవంతం చేయండి

**● తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు జోగు అంజన్న**




**తొలి అక్షరం/రామన్నపేట జూన్ 14:** ఆదివారం నాడు కరీంనగర్ లో ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు కుమారస్వామి ఉత్తర తెలంగాణ కన్వీనర్ అలియా ప్రసన్న ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ తపాలా లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానము నందు జరుగు శ్రీశ్రీశ్రీ చండీ రుద్ర సహిత సుదర్శన నరసింహ స్వామి మహాయాగమును విజయవంతం చేయాలని తెలంగాణ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ఈ రాష్ట్ర ప్రభుత్వము తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని ఈ యాగాన్ని నిర్వహిస్తున్నట్లు గత ఎనిమిది సంవత్సరాలుగా రాష్ట్ర ఉద్యమకారులంతా అన్ని కుల మతాల ఉద్యమకారులను కలుపుకొని గుళ్ళు మసీదులు చర్చిలలో పూజలు ప్రార్థనలు నిర్వహించి గతంలో రాష్ట్రంలోని నలుమూలల నుండి శాంతియుత ధర్నాలు పాదయాత్రలు చైతన్య యాత్రలు మంత్రులకు ఎమ్మెల్యేలకు వినతి పత్రాలు ముఖ్యమంత్రికి పోస్ట్ కార్డుల ద్వారా ఉత్తరాలు పంపి అన్ని జిల్లాల ద్వారా తమ యొక్క పోరాటాన్ని అలుపెరగకుండా ఉద్యమకారులు ఉద్యమాలు చేస్తూనే ఉన్నారు అందులో భాగంగానే ఈ మహా చండీయాగాన్ని కరీంనగర్ లో నిర్వహిస్తున్నారని యాగం ద్వారా ఈ ప్రభుత్వం మేలుకోవాలని ఉద్యమకారుల కోరికలు నెరవేరాలని మరియు ఈనెల జూన్ 2న రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ఉద్యమకారుల కు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి ఉద్యమకారుల ఉసెత్తనందుకే తదుపరి కార్యక్రమాలను రాష్ట్ర కమిటీ ఆదేశానుసారము రాబోయే కాలంలో ఈ రాష్ట్రంలోని 33 జిల్లాలు 119 నియోజకవర్గాలలో జరగబోయే కార్యాచరణను రాష్ట్ర కమిటీ విడుదల చేయనుందని తెలిపినారు



# రజకుల ఉచిత కరెంట్ పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి

**● కరెంటోళ్ళ వేధింపులు ఆపాలి ● రజకుల సమస్యలపై 17న ఇందిరాపార్క్ ముందు జరిగే మహాధర్నా జయప్రదం చేయండి**

**తొలి అక్షరం/రామన్నపేట జూన్ 14:** రజక వృత్తిదారుల ఉచిత విద్యుత్ పథకం పెండింగ్ కరెంట్ బిల్లులు ప్రభుత్వం వెంటనే చెల్లించాలని, కరెంటోళ్ళ వేధింపులు ఆపలని రజాకాల సమస్యలు పరిష్కారంకై 17 న జరిగే ఇందిరా పార్కు ముందు ధర్నాకు రజకులు అధిక సంఖ్యలో హాజరు కావాలని రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు ఆవనగంటి స్వామి, మండల అధ్యక్షుడు కొండూరి శంకర్ పిలుపునిచ్చారు. స్థానిక రహదారి భవనం ముందు మండల రజక వృత్తిదారుల సంఘం మండల నాయకులతో కలసి కరపత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర వ్యాపితంగా రజక వృత్తిదారులకు జి.వొ 2ప్రకారం 250యూనిట్లు ఉచిత కరెంటు పథకంతో కనెక్షన్ ఇచ్చి విద్యుత్ శాఖకు ప్రభుత్వం బకాయిలు చెల్లించకపోవటంతో కరెంటోళ్ళు రజక వృత్తిదారులను వేధింపులకు గురించేస్తున్నారన్నారు. కొన్ని చోట్ల తీగలు కట్ చేస్తున్నారని అన్నారు. గ్రామాల్లో మోడరన్ దొబీ ఘాట్ నిర్మించి పెండింగ్లో ఉన్న రజక వృత్తిదారుల సమస్యలు పరిష్కరించాలని జరిగే మహా ధర్నాకు మండల వ్యాప్తంగా అధిక సంఖ్యలో హాజరుకావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో వృత్తి సంఘం నాయకులు బొడ్డుపల్లి వెంకటేశం, రజక వృత్తిదారుల సంఘం జిల్లా కమిటీ సభ్యులు పొన్న ఉప్పలయ్య, బోనగిరి శ్రీనివాస్, సొసైటీ అధ్యక్షులు అక్కెనపల్లి లింగయ్య, పొట్లచెర్వు నాగయ్య,మంద్ర మల్లేష్, భూపాల్, గోలి స్వామి, భాతారాజు దుర్గయ్య, నెమనంది అంజయ్య, దావనూరి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ గద్దర్ ఫిల్మ్ అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమం

**● కార్యక్రమంలో పాల్గొన్న షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**





**తొలి అక్షరం/షాద్ నగర్, జూన్ 14:** తెలంగాణ గద్దర్ అవార్డుల ప్రదానోత్సం హైదరాబాద్ లోని హైటెక్స్ లో శనివారం సాయంత్రం ఘనంగా ప్రారంభమైంది. దాదాపు 14 ఏళ్ల తర్వాత తెలుగు చిత్రపరిశ్రమలో జరుగుతున్న అవార్డుల కార్యక్రమం ఇది. ఈ వేడుకకు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, సిని మాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎఫ్‌డీసీ ఛైర్మన్, నిర్మాత దిల్‌రాజు, ఎఫ్‌డీసీ ఎండీ హరీశ్, అల్లు అర్జున్, సుకుమార్, బాలకృష్ణ, విజయ్ దేవరకొండ, నాగ్ అశ్విన్, మణిరత్నం హాజరయ్యారు. పుష్ప 2 సినిమాలో నటనకుగానూ ఉత్తమ నటుడిగా అల్లు అర్జున్ కు గద్దర్ అవార్డ్ ప్రకటించింది తెలంగాణ ప్రభుత్వం. తాజాగా సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా అల్లు అర్జున్ గద్దర్ అవార్డ్ అందుకున్నారు.

# జాతీయ మెగా లోక్ అదాలత్‌లో 8344 కేసుల పరిష్కారం

**● మహబూబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్**




**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పాస్తం) జూన్ 14:** మహబూబాద్ జిల్లా కేంద్రంలోని విలేకర్ సమావేశంలో జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్ మాట్లాడుతూ.లోక్ అదాలత్ లో కేసుల పరిష్కారంలో కృషి చేసిన పోలీస్ అధికారులను,సిబ్బందిని అభినందించిన 1.జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపిఎస్ మహబూబాద్ జిల్లా పరిధిలోని వివిధ పోలీస్ స్టేషన్లో నమోదు అయిన అండర్ ఇన్వెస్టిగేషన్ మరియు కోర్టు విచారణలో ఉన్న ఐపీఎస్ కేసులు 641 2.సైబర్ క్రైం కేసులు 27.3.డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు లు 1124, ఎంవి ఏసిటి యాక్ట్ కేసులు ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన కేసులు 5465.4.ఈ పెట్టి కేసులు 1087.రాజీ మార్గాన కేసులను పరిష్కరించడానికి జూన్ 14 శనివారం రోజున నిర్వహించిన జాతీయ మెగా లోక్ అదాలత్ లో జిల్లా పరిధిలో రాజీ మార్గమే రాజమార్గంగా కేసుల పరిష్కారానికి పోలీస్ అధికారులు, సిబ్బంది పకడ్బందీగా వ్యవహరించి నిందితులు, కక్షిదారులకు సమాచారం అందించి వారికి అవగాహనా కల్పించి లోక్ అదాలత్ లో మహబూబాబాద్ జిల్లా పరిధిలో 8344 కేసులు పరిష్కరించడం జరిగిందని, కేసులను పరిష్కరించడంలో చక్కగా వ్యవహరించిన పోలీస్ అధికారులను, సిబ్బందిని,కోర్టు కనిస్టేబుళ్లను జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపిఎస్ అభినందించారు.పోలీస్ అధికారులను,కోర్టు కానిస్టేబుల్లను ప్రతి రోజు మానిటరింగ్ చేస్తూ కేసుల పరిష్కరంలో కృషి చేసిన ఎన్.తిరుపతి రావు, మహబూబాబాద్ డిఎస్పి ని, కె కృష్ణ కిషోర్, తొర్రూర్ డిఎస్పిని,. వై.సత్యనారాయణ,డిసిఆర్ బి ఇన్స్పెక్టర్ ని, జిల్లా పరిధిలోనీ సీఐలను, ఎస్సై లను మరియు కోర్ట్ మానిటరింగ్ ఎస్.ఐ జీనత్ లను ప్రత్యేకంగా అభినందించారు

# రామన్నపేట కోర్టులో 382 కేసులు పరిష్కారం

**● లోక్ అధాలత్‌ను వినియోగించుకున్న కక్షిదారులు**



**తొలి అక్షరం/రామన్నపేట జూన్ 14:** రామన్నపేట కోర్టు పరిధిలో మొత్తం 382 కేసులకు పరిష్కారం లభించింది. శనివారం నాడు రామన్నపేట సీనియర్ సివిల్ జడ్జ్ జి.సబిత, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ కోర్టు, అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఎస్.శిరీష లు కలిసి కోర్టు హల్ లో నేషనల్ లోక్ అధాలత్ ను నిర్వహించారు. రామన్నపేట జ్యుడిషియల్ సంబంధించి రామన్నపేట, వలిగొండ, మోత్కూరు, అడ్డగుడూరు స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు 295, ప్రీ లిటికేషన్ కేసులు 02, ఎక్సైజ్ కేసులు 24, ఇతర కేసులు 85 కేసులు పరిష్కరించుకున్నారు. అనంతరం జడ్జీ మాట్లాడుతూ క్షణిక ఆవేశాలతో అప్పటి పరిస్థితులలో కేసులు పెట్టుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ డబ్బులు, సమయం వృధా చేసుకోవడం బదులు రాజమార్గమే యాజమార్గంగా కోర్టు పరిధిలో నిర్వహించే లోక్ ఆధాలత్ వినియోగించుకొని సమస్యలు పరిష్కరించుకోవడానికి కక్షిదారులు ముందుకు రావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ లు, వివిధ పోలీస్ స్టేషన్ ల సిబ్బంది, కోర్టు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు పనులను పరిశీలించిన మాజీ సర్పంచ్ కొలను మహేందర్ రెడ్డి

**● గ్రామ అభివృద్ధికి అందరూ సహకరించాలి**



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 14:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పులిగిల్ల గ్రామ మాజీ సర్పంచ్ కొలన్ మహేందర్ రెడ్డి శనివారం రోజున రోడ్డు పనులు వేగవంతం చేసి త్వరగా నూతన రోడ్డును పూర్తి చేయాలని అన్నారు. ఆయన రోడ్డు పనులను శనివారం పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ రోడ్డు వెడల్పులో భాగంగా గ్రామ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు.రోడ్డు నిర్మాణంలో జాప్యం జరుగుతుండడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని అన్నారు. అదేవిధంగా రోడ్డు వెడల్పులో ఇండ్లు కోల్పోతున్న ప్రజలకు ప్రభుత్వం తరపున సహాయ సహకారాలు అందించాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో పాశం స్వామి, ఎడ్ల మల్లారెడ్డి, మన్నెం వెంకట్ రెడ్డి, నక్కల అనిల్ కుమార్ రెడ్డి, మేకల శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు ప్రపంచ రక్తదాతల దినోత్సవం

**● రక్తదానం చేయండి.... ఇతరుల ప్రాణాలను కాపాడండి**

**● ఇప్పటికి పలుసార్లు రక్తదానం చేసిన ఎలికట్ట కంటెస్టెడ్ ఎంపిటిసి జి అభినవ్**



**తొలి అక్షరం/షాద్ నగర్, జూన్ 14:** నేడు ప్రపంచ రక్త దాతల దినోత్సవం సందర్భంగా రక్తదానం చేసి ఇతరుల ప్రాణాలను కాపాడాలని ఇప్పటికీ చాలా సార్లు రక్తదానం చేసిన ఎలికట్ట కంటెస్టెడ్ ఎంపీటీసీ జి అభినవ్ అందరికీ విజ్ఞప్తి చేస్తున్నారు. అన్ని దానాలలో కెల్లా రక్తదానం అతి గొప్పదనమని, ప్రాణాపాయ స్థితిలో ఉన్న ప్రతి ఒక్కరికి ప్రక్కమిచ్చి వారిని బ్రతికించడం సమాజంలో అతి గొప్ప విషయమని ఆయన అన్నారు. రక్తదానం ఇవ్వడమే కాకుండా ఇతరులను కూడా రక్తదానం ఇచ్చే విధంగా ప్రోత్సహించాలని, రక్తదానం ఇవ్వడం ఒక బృహత్తర కార్యక్రమమని, రక్తదానం ఇవ్వడం వలన ఎంతో మంది ప్రాణాలను కాపాడిన వారమవుతామని రక్తదానం చేయడం వలన మనలోని రక్తం కూడా పునరుత్పత్తి జరిగి మనం కూడా ఆరోగ్యవంతులమవుతామని కావున అందరు ముందుకు వచ్చి రక్తదాన కార్యక్రమాలలో పాల్గొని రక్తదానం చేసి ప్రాణపై స్థితిలో ఉన్నవారు ప్రాణాలు కాపాడాలని, మానవసేవే మాధవసేవ అని నానుడికి పూర్తి సమర్థన కలిగించాలని ఆయన కోరారు.

# పోగుల శ్రీనివాస్ మృతి సిపిఐ పార్టీకి తీరని లోటు

**● పోగుల శ్రీనివాస్ కుటుంబానికి సిపిఐ పార్టీ అండగా ఉంటుంది: కూనంనేని సాంబశివరావు ఎమ్మెల్యే ,సిపిఐ రాష్ట్ర కార్యదర్శి...**

**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో జూన్ 14:** విద్యార్థి దశ నుండే సైద్ధాంతిక నిబద్ధత గల మంచి నాయకున్ని కోల్పోవడం పార్టీకి తీరని లోటని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. రాజోలు గ్రామంలో శ్రీనివాస్ ఇంటికి వచ్చిన సాంబశివ రావు , వారి చిత్ర పటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారు మాట్లాడుతూ 30 సంవత్సరాలుగా పార్టీ కార్యక్రమాల్లో క్రియాశీలకంగా పనిచేసేవాడు, ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులున్నా పార్టీ కోసమే చివరికంటా పనిచేశాడు, శ్రీను పోరాటాలను కార్యకర్తలు ముందుకు తీసుకపోయి నప్పుడే నిజమైన నివాళి అని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయసారథి, ఆత్మ కమిటీ చైర్మన్ నల్లు సుధాకర్ రెడ్డి, కట్టెబోయిన శ్రీనివాస్, మండల కార్యదర్శి కరణం రాజన్న, నెల్లూరి నాగేశ్వర్ రావు, బుర్ర సమ్మయ్య తురక రమేష్,కన్నె వెంకన్న కలగూర నాగరాజు బొళ్ళు వెంకన్న, రవి, లోకేష్, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.




# వ్యక్తి కనిపించడం లేదు



**తొలి అక్షరం/రామన్నపేట జూన్ 14:** రామన్నపేట మండలం తుర్కపల్లి గ్రామానికి చెందినా చెల్లా వెంకట్ రెడ్డి తండ్రి చెల్లా రాంరెడ్డి, వయస్సు 60 సంవత్సరాలు అను ఆతను తేది 07.06.2025 రోజు సాయంత్రం వడ్లు అలేకే విషయం లో చిన్న గోడువ జరిగినది. అదే రోజు రాత్రి 08.00 గంటలకు ఇంట్లో అందరు కలిసి అన్నం తిని నిద్రపోగా పిర్యాది తండ్రి ఇంటి వాకిట్లో పడుకున్నాడు. అదే రోజు రాత్రి అందజా 02.00 గంటలకు లేచి చూడగా పిర్యాది తండ్రి కనిపించలేదు. తరువాత పిర్యాది తండ్రి గురించి బందువుల దగ్గర చుట్టుపక్కల వెతికినా కూడా జాడ తెలియరాలేదని పిర్యాదు రాగ కేసు నమూదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నానని రామన్నపేట ఎస్సై పి .మల్లయ్య ఒక ప్రకటనలో తెలిపినారు.

# పేదోడి సొంత ఇంటి కలను నెరవేర్చుతున్న బీర్ల ఐలన్న



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 14:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గ శాసనసభ్యులు బీర్ల ఐలన్న ఆలేరు నియోజకవర్గానికి 4000 ఇండ్లను తెచ్చి పేదవాడి సొంత ఇంటి కలను నెరవేర్చినందుకు ఆలేరు ప్రజలు బీర్ల ఐల్లన్నకి మనస్ఫూర్తిగా సంతోషం వ్యక్తం చేస్తూ ధన్యవాదాలు తెలుపుతున్నారు. ఇందిరమ్మ ఇళ్లకు.. ఆలేరులో శనివారం రోజు ముగ్గు పోయడం జరిగింది. ఒకటవ వార్డు మాజీ కౌన్సిలర్ చింతల ఫణి సునీత శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో 1వ వార్డులోని శిఖలం విజయ ఇందిరమ్మ ఇళ్లకు ముగ్గు పోయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో వార్డ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తాడెం యాదగిరి, ఎండి బాబా, పుల్లూరు రవి, వార్డ్ యూత్ అధ్యక్షులు దొనకొండ శివ సాయి, గొర్ల తరుణ్, నీలం మధు, పరుష సాగర్, శ్యామల సాయి, తుమ్మ వంశీ, బొడ్డు తరుణ్, వార్డ్ అధికారులు, పాల్గొన్నారు.

# 15న అంతర్జాతీయ పితృ దినోత్సవ శుభాకాంక్షలు



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 14:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ కవయిత్రి పత్తిపాటి మంజుల కలం నుండి జాలువారిన కవిత. జీవితంలో ఎన్ని ఆటుపోట్లు ఎదురైనా ఎన్ని తుపానులు వచ్చిన రక్షణ కవచమై నిలిచి ప్రేమను పంచుతు...బ్రతుకర్థం చెప్పిన భగవంతుడు నాన్న ..!గెలిచినప్పుడు పదిమందికి ఆనందంగా చెప్పుకునే వ్యక్తి, ఓడినప్పుడు భుజంపై తట్టి గెలుస్తావులే అని దగ్గరకి తీసుకుని హత్తుకునే వ్యక్తి నాన్న..! ఓ ఆప్యా యత, ఓ భరోసా, ఓ త్యాగం నాన్న..! తొలి గురువు, స్నేహితుడు, మార్గదర్శి నాన్న..! తానే బొమ్మయి ఆడించే వ్యక్తి నాన్న..! సరైన మార్గంలో పయనింప చేస్తూ గమ్యాన్ని పరిచయం చేసిన వ్యక్తి నాన్న..! నాన్న నాతో లేకపోయినా ఆయన జ్ఞాపకాలను మధురమైన స్మృతులుగా మలచుకున్న.... మీ ప్రేమ నా కలలకు ఇంధనంలా పనిచేస్తుంది. నాన్న మీకు నేను ఎప్పటికీ కృతజ్ఞురాలిని.అంతర్జాతీయ పితృ దినోత్సవ శుభాకాంక్షలు అంటు తెలియజేస్తున్న పత్తిపాటి మంజుల

# యోగాతో ఆరోగ్యం

**తొలి అక్షరం/ప్రొద్దుటూరు జూన్ 14:-** యోగాతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ప్రముఖ వైద్యులు డాక్టర్ నాగదస్తగిరిరెడ్డి తెలిపారు. శనివారం స్థానిక వైఎంఆర్ కాలనీలోని శ్రీ సరస్వతీ విద్యా మందిర్ నందు యోగాంధ్ర ప్రదేశ్ -2025 లో భాగంగా ఆరోగ్య భారతి - శ్రీ సరస్వతీ విద్యా మందిర్ సంయుక్తంగా యోగా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యోగా గురువులు మరియు అసిస్టెంట్ డైరెక్టర్ సుబ్బ శేఖర్ క్రియాత్మక యోగ పైన ఆసనాలు, ధ్యానం మరియు వన్ హెల్త్- వన్ నేషన్ పైన అవగాహన కల్పించారు. కార్యక్రమము నందు ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ నాగ దస్తగిరి రెడ్డి, డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం నూతన పాలకమండలి సభ్యులు డాక్టర్ వరుణ్ కుమార్ రెడ్డి, జిల్లా బిజెపి మాజీ అధ్యక్షులు యల్లారెడ్డి, యోగా టీచర్లు రఘురామిరెడ్డి, స్వప్న పాల్గొన్నారు.



## పదివేల రూపాయల ఆర్థిక సహాయం

**- అందించిన కందిమల్ల యువసేన వ్యవస్థాపక అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కందిమల్ల గోపాల్ రెడ్డి**

**తొలి అక్షరం/రామన్నపేట జూన్ 14:** రామన్నపేట మండలం నీర్నంల గ్రామానికి చెందిన సుర్వి. స్వామి(వాటర్ ప్లాంట్)అనారోగ్యంతో మృతి చెందగా విషయం తెలుసుకున్న కందిమల్ల యువసేన వ్యవస్థాపక అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కందిమల్ల గోపాల్ రెడ్డి స్వామి కుటుంబాన్ని పరామర్శించి పదివేల రూ.ల ఆర్థిక సహాయం అందించినారుఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఆవుల నరసింహ మండల నాయకులు చల్ల సత్య ప్రకాష్ మాజీ వార్డ్ నెంబర్ నాగాటి. మహేష్ యువజన నాయకులు సుర్వి . శివకుమార్ చిప్పలపల్లి రామచంద్రం బెల్లం సత్తయ్యముత్యాల శివ చల్లా ఆనంద్చల్ల అంజయ్య తదితరులు పాల్గొన్నారు

## బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం

**- 5000 రూపాయల అందించిన ఇంద్రపాలనగరం బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు గర్దాసు విక్రమ్**





**తొలి అక్షరం/రామన్నపేట జూన్ 14:**రామన్నపేట మండలం ఇంద్ర పాలనగరం గ్రామానికి చెందిన గర్దాస్ సత్తయ్య( పద్మశాలి) గత కొద్దిరోజులుగా అనారోగ్య సమస్యతో బాధపడుతూ మరణించడం జరిగింది మృతుని కుటుంబానికి స్థానిక బిఆర్ఎస్ నాయకులతో కలిసి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ 5000 రూపాయలు ఆర్థిక సాయం అందించిన లిఇంద్రపాలనగరం యువ నాయకులు గర్దాస్ విక్రమ్ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు రాస వెంకటేశం గర్దాసు కర్ణాకర్ రవ్వ నరసింహ సింగన బోయిన దశరథ సింగన బోయిన పగడాల మాంటి లింగస్వామి మల్లేశం వెంకటేశం సత్యనారాయణగొల్లపల్లి యాదయ్య గర్దాసు శ్రీకాంత్ మహేష్ సాయి తదితరులు పాల్గొన్నారు

## రాజకీయంగా ఎదుర్కొలేక ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యపై అనవసర నిందలు

**- ఏఎంసీ చైర్పర్సన్ ఐనాల చైతన్య మహేందర్ రెడ్డి**

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 14:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యను రాజకీయాంగా ఎదురుకోలేక, తనకు వస్తున్న జనాద రణను చూసి ఓర్వలేక రేపు ఎన్నికలు వస్తే ఎక్కడ డిపాజిట్లు కోల్పోతామో అన్న భయంతో అనవసరమైన నిందలు మోపుతు న్నారు. ఇలాంటి వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవటం తప్పదు. వ్యక్తిగతమైన దుషణలు, నిరాధారమైన ఆరోపణలు మాని ఇకనైనా బుద్ధి తెచ్చుకొని మెదలండి. రాజకీయ విలువలు, మానవతా దృక్పతం ఉంటే ప్రజాసమస్యలపై పోరాడి ఆలేరు అభివృద్ధికి సహకరించండి అంతే కానీ చిల్లర మల్లర మాటలు తప్పుడు కూతలు కుస్తూ వార్తల్లోకి ఎక్కడం తప్ప ఇప్పటి వరకు మీరు ఒరగబెట్టింది ఏమిలేదు. ఆలేరు ప్రజలను అన్నదమ్ము ళ్ళలాగా, అక్క చెల్లెల్లగా, తల్లితండ్రుల్లగా కొలిచే ఆలేరు అభివృద్ధి ప్రదాతగా ఆలేరు ముద్దు బిడ్డగా అందరి మనసు దోచుకున్న అన్న ఐలన్న గురించి మరోసారి తప్పుడు మాటలు మాట్లాడితే సహించేది లేదు అంటున్న ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ ఐనాల చైతన్య మహేందర్ రెడ్డి.




# షాద్ నగర్‌లో ముగిసిన జాతీయ లోక్ అదాలత్

**● 656 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు.... 11లక్షల 78 వేల 500 జరిమానా వసూలు ● 259 క్రిమినల్ కేసులు....2 సివిల్ తగాదాలు... 2 బ్యాంకు కేసుల పరిష్కారం ● క్రిమినల్ కేసులకు సంబంధించి 5 లక్షల 98 వేల రూపాయల జరిమానాలు వసూళ్లు ● లోక్ అదాలకు విజయవంతం చేసినందుకు ప్రతి ఒక్కరికి అభినందనలు తెలిపిన మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, అదనపు జిల్లా జడ్జి పి ఆంజనేయులు ● లోక్ అదాలత్ కార్యక్రమంలో పాల్గొన్న సీనియర్ సివిల్ జడ్జి స్వాతి రెడ్డి, జూనియర్ సివిల్ జడ్జి కొత్త రవి**

**తొలి అక్షరం/షాద్ నగర్, జూన్ 14:** జాతీయ లోక్ అదాలత్ ఆదేశాలను అనుసరించి సోమవారం నుండి ఈరోజు శనివారం వరకు షాద్ నగర్ కోర్టు కాంప్లెక్స్ లో మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, అదనపు జిల్లా జడ్జి పి ఆంజనేయులు ఆధ్వర్యంలో జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం నిర్వహించారు. రాజీ మార్గమే రాజమార్గం లక్ష్యంగా సాగిన ఈ జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో ప్రత్యేక కోర్ట్ కూడా ఏర్పాటు చేశారు. ప్రత్యేక కోర్టు జడ్జిగా రవీంద్ర సింగ్ ను నియమించగా ఆయన డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు, పిట్టి కేసులు, మైనర్లకు వాహనాలు ఇచ్చిన యజమానుల కేసులు, డ్రైవింగ్ లైసెన్స్ లేని వారి కేసులు పరిష్కరించారు. ఈ కేసులకు సంబంధించి 11 లక్షల 78 వేల 500 రూపాయల జరిమానాలు విధించారు. కక్షిదారులకు త్వరగా న్యాయం చేకూర్చే ఉద్దేశంతో ఏర్పాటు చేయబడిన లోక్



అదాలత్ ను వినియోగించుకుని రెండు సివిల్ తగాదాలు, రెండు బ్యాంకు తగాదా సెటిల్మెంట్లు, 259 క్రిమినల్ కేసులు



పరిష్కరించబడ్డాయి. జాతీయ లోక్ అదాలత్ ఆదేశాల ప్రకారం షాద్ నగర్ కోర్టు కాంప్లెక్స్ లో నిర్వహించబడిన జాతీయ లోక్ అదాలత్ విజయవంతమైనందుకు మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, అదనపు జిల్లా జడ్జి పి ఆంజనేయులు, సీనియర్ సివిల్ జడ్జి స్వాతి రెడ్డి, జూనియర్ సివిల్ జడ్జి కొత్త రవి పోలీసులకు, న్యాయవాదులకు, కోర్టు సిబ్బందికి అభినందనలు తెలియజేశారు. జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో పట్టణ న్యాయవాదులు, నియోజకవర్గం లోని ఆరు మండలాల పోలీసు సిబ్బంది, కోర్టు సిబ్బంది మరియు కక్షిదారులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ

- **రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అభివృద్ధి పనులు**
- **ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు వస్తుంది**
- **కాంగ్రెస్ ప్రభుత్వం తోనే గ్రామాల అభివృద్ధి**
- **డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రనాయక్**

**తొలి అక్షరం/నర్సింహులపేట జూన్ 13:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న డబుల్ బెడ్ రూమ్ పథకాన్ని అర్హులైన ప్రతివారికి చెందాలనే సంకల్పంతో లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పూర్తి అయిన తర్వాత శనివారం రోజున నర్సింహులపేట మండలంలోని పెద్ద నాగారం గ్రామంలో లబ్ధిదారులైన మందుల శ్రీలత వైఫ్ ఆఫ్ పరుశురాములు ఇంటికి, గోపతండలో కొన్ని ఇండ్లకు లాంచనప్రాయంగా ముగ్గు పోసి పనులు ప్రారంభించిన డోర్నకల్ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ జాటోత్ రామచంద్రు నాయక్, అనంతరం లబ్ధిదారులను ఉద్దేశించి, శాసన సభ్యులు మాట్లాడుతూ స్వర్గీయ మాజీ ప్రధాని ఇందిరాగాంధీ నినాదమైన గరీబ్ హఠ హెూ,పథకంలో భాగమైన



ప్రతి పేదవాడికి తిండి, బట్ట, గూడు కల్పించాలనే, నినాదంలో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో అర్హులైన ప్రతి పేదవాడికి రెండు పడక గదుల ఇల్లు మంజూరు చేయడమైనదని, ఎంపికైన లబ్ధిదారులు త్వరగా ఇంటి నిర్మాణ పనులు మొదలుపెట్టి ఎంత త్వరగా ఇల్లు నిర్మించుకుంటే లబ్ధిదారుల అకౌంట్లో ప్రభుత్వం డబ్బులు జమ చేస్తుందని, ఇల్లు నిర్మించుకునే వారికి ప్రభుత్వమే ఇసుక ఉచితంగా సరఫరా చేస్తుందని, ట్రాక్టర్ కిరాయిలు మాత్రం ఇంటి యజమాని చెల్లించవలసి ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రమేష్ బాబు, ఎం.పీ.డీ.వో, కిన్నెర యాకయ్య, పంచాయతీరాజ్ శాఖ ఏ.ఈ సుగుణాకర్, హౌసింగ్ ఏ.ఈ హేమ, సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ మాలోత్ సురేష్, రెవెన్యూ సిబ్బంది



ఆర్ఐ అఖిల్, జూనియర్ అసిస్టెంట్ రాంబాబు, పంచాయతీ కార్యదర్శులు గన్న ఉపేందర్ రెడ్డి, రబ్బానీ బేగం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జినుకల రమేష్, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి బొబ్బ సోమిరెడ్డి, సీనియర్ నాయకులు అల్వాల శ్రీనివాస్, ఏరనాగి రమేష్, దాసరోజు రాజశేఖర్,శేరి రామకృష్ణ, అజ్మీర సీతారాములు నాయక్, బొబ్బ సంజీవరెడ్డి, బొబ్బ అశోక్ రెడ్డి, మైనార్టీ సెల్ అధ్యక్షులు మహబూబ్ ఖాన్, గుండ గాని వెంకన్న, చల్ల మధుకర్, వీరు నాయక్, కాస యాకయ్య, కొంపెల్లి యాకయ్య, లక్ష్మీనారాయణ, పెద్దమాముల యాకయ్య, ఎర్ర రవి, మందుల పరుశరాములు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

# ఉపాధి హామీ కూలీలా,ఉపాధి హామీ సిబ్బంది సమస్యలు పరిష్కరించాలి

- **తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం**


**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 14:** ఉపాధి హామీ కూలీల సమస్యలు పరిష్కరించాలని, ఉపాధి సిబ్బంది. వేతనాలు పెంచాలని, ఖాళీగా ఉన్న ఫీల్డ్ అసిస్టేంట్ పోస్టులు భర్తీ చేయాలని, పెండింగ్ లో ఉన్న ఉపాధి కూలీల వేతనాలు విడుదల చేయాలని కోరుతూ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి నాగయ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకట్ రాములు రాష్ట్ర ముఖ్యమంత్రిని కలిసి వినతిపత్రం సమర్పించడం జరిగింది.వివరాలను పరిశీలిస్తే గ్రామీణ ఉపాధి హామీ కూలీల పెండిరగ్ వేతనాలు ఇవ్వాలని, పట్టణ పేదలకు ఉపాధి పని విస్తరింప చేయాలని ఇతర సమస్యలు గురించి వినతిపత్రం అందజేశారు. తెలంగాణ రాష్ట్రంలో గ్రామీణ ఉపాధి హామీ లో పనిచేస్తున్న కూలీల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావడానికి గత నెల అన్ని కలెక్టర్ ఆఫీసుల మందు ఆందోళన నిర్వహించి ప్రభుత్వ అధికారులకు దరఖాస్తులు ఇచ్చాము. తెలంగాణ రాష్ట్రంలో గత మూడు నుండి నాలుగు నెలల మధ్యలో కూలీల బకాయిలు ఉన్నాయి. దరఖాస్తు పెట్టుకున్న వారికి కొత్త జాబ్ కార్డులు ఇవ్వడం లేదు. జాబు కార్డులో కొత్తగా పేర్లు యాడ్ చేసుకోవడం అవకాశం లేదు . దీనివలన పనిచేయడానికి సిద్ధంగా ఉన్న అనేకమంది పనికి దూరం అవుతున్నారు. పని ప్రదేశంలో కనీస సౌకర్యాలు లేవు. పే స్లిప్పు ఇవ్వడం లేదు. తెలంగాణ ఏర్పడిన వాటి నుండి ప్రభుత్వం వైపు నుండి ఇవ్వలేదు. సమ్మర్ అలవెన్స్ అమలు కావడం లేదు. లోకల్ ట్రావెల్స్ ఇవ్వడం లేదు.గ్రామపంచాయతీల నుండి మంచినీరు త్రాగడానికి అందించడం లేదు. అనేక గ్రామాలలో ఫీల్డ్ అసిస్టెంట్లు లేరు. సీనియర్ మేట్స్ మాత్రమే పనిని చేపిస్తున్న వారికి ప్రత్యేక గుర్తింపు కానీ ప్రభుత్వం నుంచి అందడంలేదు. ఆర్థిక సహకారం లేదు. ఖాళీగా ఉన్న ఫీల్డ్ అసిస్టెంట్లు స్థానంలో సీనియర్ మేట్లతో భర్తీ చేయాలి. వాచర్ సీనియర్ మేట్లకు ప్రత్యేక పని దినాలు కల్పించాలి. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం పట్టణ ప్రాంతాల పేదలకు ఉపాధి పని విస్తరింప జెసి 150 రోజులు పని దినాలు కల్పించాలి. రోజు కూలి రూ 400 అమలు చేయాలని కోరుతున్నాం.ఉదయం పూట సాయంత్రం పూట రెండుసార్లు పని ప్రదేశంలో ఫోటోలు అప్లోడ్ చేయడం నెట్ సపోర్ట్ లేని దగ్గర





సాధ్యం కావడం లేదు. దీనివల్ల పనిచేసిన కూలీలు ఫోటోలు అప్లోడ్ గాక ఇబ్బందులు పడుతున్నారు. తక్షణమే దీని రద్దు చేయాలని కోరుతున్నాం. ఆన్లైన్ ఆధార్ కార్డు ఆధారంగా చెల్లించే పేమెంట్ పేరుతో ఆధార్ కార్డు లేని వారికి పనిని చూపకుండా ఉండడం ఆందోళన కలిగిస్తుంది. కొలతల పేరు మీద ప్రభుత్వం నిర్ణయించిన వేతనాన్ని పడకుండా చేస్తున్నారు. కొలతలతో సంబంధం లేకుండా ప్రభుత్వం నిర్ణయించిన వేతనాన్ని కూలీలకు ఇవ్వాలని కోరుతున్నాం. గతంలో మాదిరి పోస్ట్ ఆఫీస్ ల ద్వారా గ్రామాలలో వేతనాలు చెల్లించే డ్కెరెక్షన్ ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నాం. ప్రమాదాలు జరిగినప్పుడు పని ప్రదేశంలో మెడికల్ కిట్ తో పాటు ఏ ఆసుపత్రిలోన్కెనా ఉచితంగా వైద్యం చేసుకునే అవకాశం కల్పించాలి. చనిపోయిన వారికి 25 లక్షల ఎక్స్గ్రేషియో చెల్లించాలని కోరుతున్నాం.డిమాండ్స్:(1).పెండింగ్ లో ఉన్న వేతనాలను వెంటనే విడుదల చేయాలి.(2).దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి జాబ్ కార్డు ఇవ్వాలి పాత జాబ్ కార్డులలో కొత్త పేర్లను చేర్చడం కోసం వెబ్ సైట్ ను ఓపెన్ గా ఉంచాలి.(3). పట్టణ ప్రాంతాల కూలీలకు పని విస్తరింప చేయాలి.(4). పని దినాలు 200 రోజులకు రోజు కూలీ 600 రూపాయలకు పెంచాలి.(5). మనిషికి ఒక జాబు కార్డు ఇవ్వాలి. పని దినాలు 200 రోజులకు పెంచాలి.(6). పే స్లిప్పు ఇవ్వాలి . గ్రామంలో వేతనాలు చెల్లించాలి. దూర ప్రాంతాల పనికి వెళ్లే వారికి లోకల్ ట్రావెల్ చార్జీలు ఇవ్వాలి.(7). ఖాళీగా ఉన్న ఫీల్డ్ అసిస్టెంట్ పోస్టులలో సీనియర్ మెట్లను నియమించాలి.(8). ఫీల్డ్ అసిస్టెంట్లకు పెండిరగ్లో ఉన్న వేతనాలు చెల్లించాలి.(9). వాచర్సు సీనియర్ మేట్లకు అదనపు పని దినాలు కల్పించాలి.(10). కూలీలకు పనిముట్లు ఇవ్వాలి.(11). సమ్మర్ అలవెన్స్ పునరుద్ధరణ చేయాలి.(12). పని చూపని దగ్గర నిరుద్యోగ భృతిని చెల్లించాలి.(13). కొలతలతో నిమిత్తం లేకుండా వేతనాలు చెల్లించాలి.(14). చనిపోయిన కూలీలకు 25 లక్షల ఎక్స్గ్రేషియా చెల్లించాలిని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం (ఏఐఏడబ్ల్యూయూ) రాష్ట్ర కమిటీ, హైదరాబాద్ లో సీఎం రేవంత్ రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు.


# ఆర్థిక ఇబ్బందులు.. మద్యానికి బానిసై బలవన్మరణం చెందిన గంధమల్ల రవి

● ఇటీవలే ప్రైవేటు బ్యాంకు నుండి అందిన లీగల్ నోటీసులు ● మృతుడి సతీమణి నవిత పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు ● తమకు ఉపాధి కల్పించిన దేవుడు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అంటూ స్పష్టం చేసిన కుటుంబ సభ్యులు ● వ్యక్తిగత కారణాలను రాజకీయాలకు ముడి పెట్టవద్దని వేడుకోలు ● బాధిత కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పిన విప్ బీర్ల అయిలయ్య









**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 14:** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్టలో ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక మద్యానికి బానిసైన గంధమల్ల రవి బలవన్మరణానికి పాలుపడ్డాడు. గత కొంత కాలంగా వెంటాడుతున్న ఆర్థిక సమస్యలతో మానసికంగా కుంగిపోయి క్రమంగా మద్యానికి బానిసై డిప్రెషన్ కు లోనై తన భర్త గంధమల్ల రవి ఉరేసుకొని బలవన్మరణం చెందాడని మృతుడి భార్య గంధమల్ల నవిత, కుటుంబ సభ్యులు తెలిపారు. ఇందులో ఎలాంటి రాజకీయ ప్రమేయం లేదని, ఈ విషయంలో తమకు ఎలాంటి అనుమానం కూడా లేదని వారు స్పష్టం చేశారు. ఈ మేరకు స్థానిక యాదగిరిగుట్ట పోలీసు స్టేషన్ లో భార్య నవిత కుటుంబ సభ్యులతో కలిసి లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య గృహంలో ( యాదగిరిగుట్ట ) వంట పనులు చూసుకునే గంధమల్ల రవి ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసిందే. ఫిర్యాదులో ఆమె పేర్కొన్న అంశాలు ఈ విధంగా ఉన్నాయి. సైదాపురం గ్రామానికి చెందిన గంధమల్ల రవికి తనకు (నవిత) 2007లో పెద్దల సమక్షంలో వివాహం జరిగింది. మా దాంపత్యానికి ప్రతీకగా ఇద్దరు కుమార్తెలు జన్మించారు. కుటుంబ జీవనం కోసం రవి పలు రకాల ( దినసరి కూలీ ) పనులు చేస్తుండేవాడు. కానీ ఆర్థికంగా ఎదగలేకపోయాము. పైగా అప్పులయ్యాయి. వాటిని తీర్చే క్రమంలో సొంత ఇంటిని తనఖా (మాడిగేజ్) పెట్టి గత మూడు సంవత్సరాల క్రితం రూ. 6 లక్షల నగదును ప్రైవేట్ బ్యాంక్ లో లోన్ తీసుకున్నాము. ఆ లోన్ కు సంబంధించి కనీసం (ఈఎంఐ) వడ్డీ కట్టలేని పరిస్థితి ఏర్పడింది. దీంతో రవి గత పక్షం రోజులుగా ( 15 రోజులుగా ) తీవ్ర మానసిక వేదనకు గురవుతున్నాడు. ధైర్యం చెప్పే ప్రయత్నం చేసినా మార్పు కనిపించలేదు. క్రమంగా మద్యానికి బానిస అయ్యాడు. ఈ తరుణంలోనే తీవ్ర స్థాయిలో డిప్రెషన్ లోనై ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. గమనించిన మేము అక్కడి వారికీ సమాచారం అందించి, మా సమక్షంలోనే హుటాహుటినా ఆసుపత్రికి తరలించాము. ఇటీవలే బ్యాంక్ నుండి లీగల్ నోటీసులు గంధమల్ల రవి తన ఇంటిని తనఖా ( కుదువ ) పెట్టి ప్రైవేట్ బ్యాంక్ నుండి తీసుకున్న నగదుకు సంబంధించి నెలవారీగా సరిగ్గా నగదు చెల్లింపులు జరపకపోవడంతో చెక్కులు బౌన్స్ అవుతున్నాయి. గత మూడు నెలలుగా లోన్ నగదును చెల్లించకపోవడంతో ఇదే విషయమై సంబంధిత బ్యాంకు యాజమాన్యం అగ్రిమెంట్ ప్రకారం నగదు చెల్లింపులు జరపాలని విజ్ఞప్తి చేస్తూ న్యాయవాది ద్వారా లీగల్ నోటీసులు సైతం జారీ చేసింది. ఉపాధి కల్పించిన దేవుడు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య స్వంత గ్రామస్తులుగా భావించి మానవీయ కోణంలో తమకు ఉపాధి ( తన నివాసంలో ఇంటి పనులు చూసుకునేందుకు ) కల్పించిన దేవుడు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అని మృతుడి కుటుంబ సభ్యులు తెలిపారు. వ్యక్తిగత, కుటుంబ కారణాలకు రాజకీయాలకు ముడి పెట్టడం సరికాదన్నారు. ఇబ్బందికర పరిస్థితుల్లో తమకు అండగా నిలిచిన దేవుడు బీర్ల అయిలయ్య అని చెప్పుకొచ్చారు. **బాధిత కుటుంబానికి అయిలయ్య పరామర్శ ..** గంధమల్ల రవి మృతి వార్త తెలుసుకొని విప్ బీర్ల అయిలయ్య దిగ్భ్రాంతికి గురయ్యారు. భౌతికకాయాన్ని భువనగిరి ఏరియా ఆసుపత్రిలో సందర్శించి, విచారం వ్యక్తం చేశారు. ఒకింత భావోద్వేగానికి లోనయ్యారు. మృతికి గల కారణాలపై ఆరా తీశారు. దుఃఖసాగరంలో మునిగిన కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. అధైర్య పడవద్దని, అండగా ఉంటానని హామీ ఇచ్చారు. మానవత్వం మరిచి నీచ రాజకీయాలు. వ్యక్తిగత ( ఆర్థిక సమస్యలు ) కారణాలతో మృతి చెందిన గంధమల్ల రవి అంశానికి రాజకీయ రంగులు అద్ది, ప్రతిపక్ష పార్టీలు మానవీయతకు సమాధి కట్టడం విచారకరం. మృతుడి సొంత కుటుంబ సభ్యులు అప్పుల బాధతో బలవన్మరణం చెందాడని చెబుతున్నా వాటిని పట్టించుకోకుండా ప్రతిపక్షాలు అసత్య ప్రచారాలు చేస్తూ శవాల పైన పేలాలు ఏరుకునే నీచ సంస్కృతికి తెర తీయడం అత్యంత విషాదకరం. అసత్య ప్రచారాన్ని ఖండిస్తూ ఇప్పటికే కాంగ్రెస్ నేతలు పోలీసు ఉన్నతాధికారులకు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. తప్పుడు ప్రచారం చేస్తున్న వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.



## అదనపు కలెక్టర్ కలిసిన మహబూబాబాద్ జిల్లా తెలంగాణ ఉద్యమకారులు

**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో జూన్ 14:** తెలంగాణ ఉద్యమకారులకు ఉద్యమంలో క్రియాశీలకంగా పని చేసిన తెలంగాణ ఉద్యమకారులకు రాష్ట్ర ప్రభుత్వము తక్షణమే తగు న్యాయం చేయాలని కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా ఎమ్మెల్సీ కోదండరావు పిలుపుమేరకు విజ్ఞాపన పత్రము మహబూబాబాద్ జాయింట్ కలెక్టర్ ( రెవెన్యూ) వీర బ్రహ్మాచారికి అందజేయడం జరిగింది. తెలంగాణ ఉద్యమకారులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి. ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం ఇవ్వాలి. ఉద్యమాలకు పెన్షన్ మంజూరు చేయాలి. ఉద్యమకారులకు హెల్త్ కార్డులు జారీ చేయాలి. పై అంశాలు తమరి ద్వారా రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలి. ఉద్యమకాలకు తగు న్యాయం చేయాలినీ కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా జేఏసీ కన్వీనర్ డాక్టర్ డోలి సత్యనారాయణ, మాల మహానాడు అధ్యక్షుడు పిల్లి సుధాకర్, ఎండి వహెద్, కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ నియోజక వర్గానికి అదనంగా 1000 ఇందిరమ్మ ఇళ్లు

### - ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్



**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో జూన్ 14:** మహబూబాబాద్ నియోజకవర్గం ఎమ్మెల్యే డా" భూక్యా మురళి నాయక్,మరియు ఎంపీ బలరాం నాయకుల వినతి మేరకు...మహబూబాబాద్ నియోజక వర్గానికి అదనంగా 1000 ఇందిరమ్మ ఇళ్లు.మహబూబాబాద్ నియోజక వర్గంలో ఎక్కువ ఆదివాసీ,గిరిజన ప్రాంతాల్లో ప్రజలు ఇళ్ళు లేక ఎన్నో ఇబ్బందులకు గురి అవుతున్నారని,మన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఇండ్లకు అందంగా 1500 ఇండ్లు కావాలని ఎమ్మెల్యే డా" భూక్యా మురళి నాయక్ మరియు ఎంపీ బలరాం నాయక్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి విన్నవించగా వారి కోరిక మేరకు 1000 ఇందిరమ్మ ఇళ్లు అదనంగా నిర్మించుకోవడానికి అనుమతి ఇచ్చారు.అందుకు స్థానిక ఎమ్మెల్యే డా" భూక్యా మురళి నాయక్ ఎంపీ బలరాం నాయక్,మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు..

## ఆరోగ్యకరమైన జీవనశైలిపై అవగాహన

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),జూన్14:** అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ప్రతిరోజూ నిర్వహిస్తున్న వివిధ కార్యక్రమాలలో భాగంగా ఆదివారం పురుషులు, మహిళలు, పిల్లలు, వయోవృద్ధులకు యోగా అభ్యాసం చేయించారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల సీనియర్ వైద్యాధికారి డాక్టర్ పి.కిరణ్ కుమార్ ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు,యోగ భోజన విధానం,ఆరోగ్యానికి మేలు చేసే ఆహారం, అనారోగ్యకరమైన ఆహారం వంటి విషయాలపై విస్తృత వివరణ ఇచ్చారు.ఈ కార్యక్రమం ద్వారా యోగా సరైన ఆహారపు అలవాట్ల ప్రాముఖ్యతను ప్రజల్లోకి తీసుకెళ్లాలనే లక్ష్యంతో నిర్వహించారు.స్థానిక శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో యోగ శిక్షకులు మురళీకృష్ణ, స్పందన తో పాటు కృష్ణమూర్తి, రాంబాబు,నాలం శ్రీనివాస్, గీత, అనురాధ, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

## గంధం సమ్మయ్యకు నివాళులర్పించిన బిజెపి నాయకురాలు వెలిశెట్టి శారద

**తొలి అక్షరం/పరకాల, జూన్ 14:** పరకాల 21వ వార్డు కాలనీలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గంధం సమ్మయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. ఈ విషయం తెలుసు కొని, బిజెపి మహిళ నాయకురాలు వెలిశెట్టి శారద శనివారం గంధం సమ్మయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# నేటికీ ప్రజల హృదయాలలో చిరంజీవిగానే ఉన్న కామ్రేడ్ ఏనుగుల మోహనన్న

● నూతన ప్రజాస్వామిక విప్లవమే ప్రజలకు ప్రత్యామ్నాయ సమాజాన్ని అందిస్తుంది

● కామ్రేడ్ మోహనన్న వర్ధంతి సభలో సీపీఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ,ఏ ఐ కె ఎం ఎస్




**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 14:** పీడిత ప్రజల హృదయాలలో నేటికీ చిరంజీవిగా నిలిచిన కామ్రేడ్ ఏనుగుల మోహనన్న నేటికీ ప్రజా ఉద్యమాలలో, గుండెల్లో నేటికీ సజీవంగానే, చిరంజీవిగానే నిలిచాడని,కామ్రేడ్ మోహనన్న ఎంచుకున్న, నమ్మిన నూతన ప్రజాస్వామిక విప్లవంను పరిపూర్తి చేయకుండా ప్రజలకు విముక్తి లేదని,ప్రజలకు అనుగుణమైన ప్రత్యామ్నాయ సమాజాన్ని నిర్మించడం అసాధ్యమని,అందుకే ఈ దేశ ప్రజలకు విప్లవం అనేది అత్యంత అవసరమని, విప్లవం ప్రజలకు సదా వెలుగునిస్తూనే ఉంటుందని ఏ ఐ కె ఎం ఎస్ రాష్ట్ర అధ్యక్షులు మామిడాల బిక్ష పతి, సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆర్.జనార్ధన్‌లు అన్నారు. గురువారం నాడు ఏ ఐ కె ఎం ఎస్ ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ ఏనుగుల మోహనన్న 10 వ వర్ధంతి జూన్ 14 న కమటంగూడెంలో జరిగింది. ఈ సందర్భంగా కామ్రేడ్ మోహనన్న చిత్ర పటానికి మోహనన్న జీవిత భాగస్వామి ఏనుగుల నర్సమ్మ,కుమారులు, కూతురు ఏనుగుల ఉదయ్, ఉమా, పార్టీ జిల్లా నాయకులు పూలమాలలు వేసి, సంతాప సూచకంగా 2 నిమిషాలు మౌనం పాటించి ఘనంగా విప్లవ జోహార్లు తెలిపారు. అనంతరం జరిగిన వర్ధంతి సభలో వారు మాట్లాడుతూ,కామ్రేడ్ మోహనన్న మొదటి నుంచి చివరి వరకు ఆలేరు విప్లవోద్యమంలో ఆపద సాపద కాలంలో అలుపెరగని పోరు సాగించాడని,కుటుంబం కంటే ప్రజా ప్రయోజనాలే ముఖ్యమని భావించిన కామ్రేడ్ మోహనన్న విప్లవ పోరాట బావుటాను రెపరెపలాడిస్తూ విప్లవంలో సాగిపోయాడని కొనియాడారు.నక్సలైట్లే దేశ సంపదను రక్షించే,భావితరాలకు అందించే బాధ్యతాయుతమైన ప్రజా భవిషత్ మార్గనిర్దేశకులని అన్నారు. ఆపరేషన్ కగార్ పేరుతో అన్నలను,ఆదివాసీలను చంపడమంటే బీ జే పీ మోడీ ప్రభుత్వం ఈ దేశ సంపదను లూటీ చేసుకొనిపోయేలా బడా కార్పోరేట్ సంస్థలకు లైసెన్సు ఇవ్వడంలో భాగమేనని స్పష్టం చేశారు. ఈ దేశ ప్రజల ఆస్తులైనట్టి అటవీ ఖనిజ సంపదను బడా కార్పొరేట్లకు, సామ్రాజ్యవాదులకు దోచిపట్టడం కోసం ఈ దేశ పౌరులు ఆదివాసులు, మావోయిస్టులను కాల్చి చంపి బీ జే పీ మోడీ ఈ దేశ ప్రజలకు అన్యాయం చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి ఇక్కిరి సహదేవ్,పీ ఓ డబ్ల్యూ జిల్లా అధ్యక్షులు ఆర్.సీత, ఏ ఐ కె ఎం ఎస్ జిల్లా గౌరవాధ్యక్షులు మామిడాల సోమయ్య,జిల్లా అధ్యక్షులు కల్లెపు అడివయ్య,జిల్లా ప్రధాన కార్యదర్శి బేజాడి కుమార్,జిల్లా ఉపాధ్యక్షులు చిరబోయిన రాజయ్య,ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు పద్మ సుదర్శన్,పీ వై ఎల్ జిల్లా అధ్యక్షులు మారుజోడు సిద్దేశ్వర్,ప్రధాన కార్యదర్శి సాదుల శ్రీకాంత్, జిల్లా నాయకులు బర్మ బాబు, మామిడాల బాలమల్లేష్,గడ్డం మంకయ్య, ఇక్కిరి శ్రీనివాస్, టంగుటూరు మాజీ సర్పంచ్ కట్టా సమరసింహారెడ్డి, పిన్నపు రెడ్డి రాఘవరెడ్డి,వగ్గు మల్లయ్య, ఏనుగుల ఎల్లయ్య,సుంకే సుగుణమ్మ,గడ్డం లక్ష్మి, ముత్తమ్మ, గడ్డం యాదగిరి, ఎర్ర మల్లేష్, ఉచ్చంతల మల్లేష్, పంజాల మురళి, శికిలం కుమారస్వామి,ఆర్ ఉదయ్, తలారి వెంకటేష్,వంగాల నరసింహారెడ్డి, చిరబోయిన కొమురయ్య,మేకల వెంకటేష్, ఇంజ శ్రీనివాస్, ఇక్కిరి బీరయ్య, భూశే శ్రీశైలం,ఎర్రంబెల్లి ఐలయ్య, చిట్టే బోయిన నరసింహులు, సుంచు రాములు,వడ్డేపల్లి సాయి తదితరులు పాల్గొన్నారు.

# కుబేర మూవీ టీజర్ విడుదలకు రంగం సిద్ధం

**● హైదరాబాద్ వేదికగా నేడు గ్రాండ్ ఈవెంట్**




శేఖర్ కమ్ముల దర్శకత్వంలో తమిళ నటుడు ధనుష్, టాలీవుడ్ నటుడు నాగార్జున, రష్మిక మందన్నా ప్రధాన పాత్రల్లో నటిస్తున్న పాన్ ఇండియా చిత్రం కుబేర టీజర్ విడుదలకు రంగం సిద్ధం అయ్యింది. హైదరాబాద్ వేదికగా ఆదవారం ఈవెంట్‌ను గ్రాండ్‌గా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. వచ్చే వారం రిలీజ్ కాబోతున్న కుబేర సినిమాపై ఆడియెన్స్‌లో ఉన్న ఎక్స్‌పెక్టేషన్స్ అన్నీ ఇన్నీ కావు. ఎప్పుడెప్పుడు సినిమా రిలీజవుతుందా అని ఉత్కంఠగా వేయిట్ చేస్తున్నారు. పాన్ ఇండియా లెవల్లో తెరకెక్కుతున్న ఈ సినిమాను శ్రీ వెంకటేశ్వర సినిమాస్ , అమిగోస్ క్రియేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ బ్యానర్లపై సునీల్ నారంగ్, పుస్కూర్ రామ్మోహన్ రావు నిర్మిస్తుండగా. ఈ జూన్ 20న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. అయితే..ఈ సినిమా ప్రీ రిలీజ్ వేడుకను వాయిదా వేసిన విషయం తెలిసిందే. గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో విమాన ప్రమాదం జరగడంతో ఈ వేడుకను వాయిదా వేసుకున్నారు. తాజాగా ఈ వేడుకకి సంబంధించి కొత్త డేట్‌ని ప్రకటించారు. కుబేరా ప్రీ రిలీజ్ వేడుకను జూన్ 15న హైదరాబాద్‌లో గ్రాండ్‌గా నిర్వహించ బోతున్నట్లు తెలిపారు. అలాగే ఈ మూవీ నుంచి రేపు –ట్రైలర్‌ను విడుదల చేయనున్నట్లు– చిత్రయూనిట్ ప్రకటించింది. ఈ కార్యక్రమానికి చిత్రబృందంతో పాటు పలువురు సినీ ప్రముఖులు హాజరయ్యే అవకాశం ఉంది. ట్రైలర్ లాంచ్‌తో సినిమాపై మరింత హైప్ పెరిగేలా ప్లాన్ చేస్తున్నారు మేకర్స్.

# లిప్‌లాక్‌లకు తాను దూరం

**● ఓ సినిమాలో అలా నటించినా.. ఎడిటింగ్‌లో కట్ ● అలనాటి హీరోయిన్ మధుబాల అంతరంగం**

'రోజా' మూవీతో సినీ ప్రియుల హృదయాలు గెలుచుకున్న నటి మధుబాల. ఆ తరవాత జెంటిల్‌మెన్, అల్లరి ప్రియుడు వంటి సూపర్ చిత్రాల్లో మధుబాల పేరు సంపాదించుకుంది. మధుబాల ప్రస్తుతం 'కన్నప్ప' కోసం వర్క్ చేస్తున్నారు. ప్రస్తుతం సహాయ నటి పాత్రల్లో నటిస్తూ ప్రేక్షకులను అలరిస్తోన్న ఆమె తాజాగా ఓ ఇంటర్వ్యూలో తన కెరీర్ ఆరంభంలో ఎదుర్కొన్న పలు ఇబ్బందుల గురించి మాట్లాడారు. ముఖ్యంగా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన ప్పుడు నటిగా తాను కొన్ని షరతులు పెట్టుకున్నానని తెలిపారు. ఒక సినిమా కోసం తాను ఆ రూల్ బ్రేక్ చేయాల్సి వచ్చిందన్నారు. తీరా చూస్తే ఆ సన్నివేశాన్ని తొలగించారని వెల్లడించారు. స్కిన్ షో లేదా ముద్దు సన్నివేశాల్లో నటించడం నాకు నచ్చేది కాదు. అందుకే కథానాయికగా ఎంట్రీ ఇచ్చిన సమయంలోనే ఆయా సన్నివేశాల్లో నటించకూడదని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. ఆ కారణంతోనే చాలా సినిమాలు వదులుకున్నా. అయితే, ఓ సినిమా కోసం నేను ఆ రూల్ బ్రేక్ చేయాల్సి వచ్చింది. సెట్‌లోకి అడుగుపెట్టిన తర్వాత కిస్ సీన్ చేయాలని టీమ్ చెప్పింది. నేను అందుకు అంగీకరించలేదు. కాకపోతే, ఆ సీన్ ముఖ్యమని టీమ్ చెప్పడంతో చేసేది లేకపోయింది. దాంతో లిప్ కిస్ సీన్‌లో యాక్ట్ చేశా. అది నన్నెంతో ఇబ్బంది పెట్టింది. తీరా చూస్తే ఎడిటింగ్ సమయంలో ఆ సన్నివేశం అవసరం లేదని టీమ్ భావించింది. దాంతో సీన్‌ను తొలగించేశారు. ఆ విషయంలో దర్శకుడితో నేను ఏమీ గొడవ పడలేదు. సినిమా కోసం ఎలాంటి సన్నివేశాల్లోనైనా యాక్ట్ చేయాల్సి ఉంటుందని కొంతమంది సీనియర్ నటీమణులను చూశాక నాకు అర్థమైందని మధుబాల చెప్పారు. సల్మాన్ ఖాన్, షారుక్ ఖాన్ చిత్రాల్లో నటించే అవకాశం తనకు వచ్చిందని.. ఆడిషన్స్‌లోనూ తాను పాల్గొన్నానని ఆమె తెలిపారు. అయితే, ఆయా సినిమా లు చివరకు వేరే వాళ్లను వరించాయన్నారు. 'బాజీగర్' లో నటించే అవకాశం మొదట తనకే వచ్చిందని మధు చెప్పారు. పాత్రకు సరైన ప్రాధాన్యం లేదనే ఉద్దేశంతో తాను ఆ ఆఫర్ వదులుకున్నానన్నారు. అదే రోల్‌లో శిల్పాశెట్టి యాక్ట్ చేశారని వివరించారు.



# క్రేజీ హీరోయిన్ శ్రీలీల బర్త్‌డే

**● రెండు సినిమాలకు సంబంధించి పోస్టర్ల విడుదల**

ప్రస్తుతం సౌత్ లో క్రేజీ హీరోయిన్‌గా దూసుకుపోతోంది శ్రీలీల. అనతి కాలంలోనే తన అందం, అభినయం, ఎనర్జీతో మంచి క్రేజ్ సంపాదించుకున్న ఈ ముద్దుగుమ్మ జూన్ 14 తన పుట్టినరోజును జరుపుకుంది. ఈ సందర్భంగా శ్రీలీలకు పలువురు విషెస్ చెప్పారు. ఆమె నటిస్తున్న రెండు భారీ ప్రాజెక్టుల నుంచి బ్యాక్ టూ బ్యాక్ స్పెషల్ పోస్టర్స్‌ను విడుదల చేశారు నిర్మాతలు. ఇందులో 'ఉస్తాద్ భగత్ సింగ్' ఒకటి పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా తెరకెక్కుతున్న ఈ సినిమాలో శ్రీలీల కథానాయికగా నటిస్తోంది. ఈ సినిమా నుంచి విడుదలైన పోస్టర్‌లో ఆమె గ్లామర్‌తో పాటు డ్రస్సింగ్ ÷–టసైల్ కూడా ఫ్యాన్స్‌ను ఆకట్టుకుంది. ఇక అలాగే.. మరోవైపు మాస్ రాజా రవితేజ 'మాస్ జాతార' మూవీ నుంచి కూడా బర్త్‌డే స్పెషల్ పోస్టర్ విడుదలైంది. ఇందులో శ్రీలీల మరోసారి ట్రెడిషనల్ లుక్‌లో కనిపించి ఫ్యాన్స్‌ను ఫిదా చేసింది. ఈ సినిమాలో ఆమె పాత్ర కు సంబంధించి ఇంకా పూర్తి వివరాలు బయటకు రాలేనప్పటికీ, పోస్టర్ చూస్తేనే ఆమె పాత్ర పట్ల ఆసక్తి పెరిగింది. ఇక ఈ రెండు పోస్టర్లు బర్త్‌డే సందర్భంగా విడుదల కావడంతో శ్రీ లీల అభిమానులు సోషల్ మీడియాలో భారీగా పోస్టులు షేర్ చేస్తున్నారు. కాగా శ్రీలీల కెరీర్‌లో చిత్రాలు మరో



మైలురాయిగా నిలవనున్నాయి.

# దర్శకుడిగా మారుతున్న కమెడియన్ రామకృష్ణ



టాలీవుడ్ కమెడియన్ రాహుల్ రామకృష్ణ దర్శకుడిగా మారను న్నారు. నటులు చాలామంది హీరోలుగా లేదా దర్శకులుగా మారుతున్నారు. ఇప్పటికే వేణు బలగం సినిమాతో దర్శకుడుగా మంచి పేరు సంపాదించారు. ఈ క్రమంలో రామకృష్ణ కూడా త్వరలోనే మెగాఫోన్ పట్టి ఒక చిత్రాన్ని తెరకెక్కించ నున్నారు. ఈ మేరకు ఆయన ప్రయత్నాలు మొదలుపెట్టారు. తాను దర్శకత్వం వహించనున్న తొలి ప్రాజెక్ట్‌కు సంబంధించి నటీమణుల ఎంపిక ప్రారంభించారు. ఇదే విషయాన్ని తెలియజేస్తూ ఎక్స్ వేదికగా శనివారం ఉదయం ఆయన పోస్ట్ పెట్టారు. దర్శకుడిగా నా తొలి ప్రాజెక్ట్.. మీలో ఎవరికైనా ఆసక్తి ఉంటే దయచేసి మీ షోరీల్స్, ఫొటోలను నా మెయిల్‌కు పంపించగలరని పేర్కొన్నారు. ఈ చిత్రానికి ఆయనే నిర్మాతగానూ వ్యవహరించనున్నట్లు– తెలుస్తోంది. షార్ట్ ఫిల్మ్స్‌తో నటుడిగా మారిన రాహుల్ రామకృష్ణ..'జయమ్మ నిశ్చయమ్మురా'తో పరిశ్రమకి ఎంట్రీ ఇచ్చారు. ఈ చిత్రానికి డైలాగ్ రైటర్‌గానూ వర్క్ చేశారు. 2017లో విడుదలైన 'అర్జున్ రెడ్డి' ఆయనకు గుర్తింపు తెచ్చిపెట్టింది. ఆ సినిమా తర్వాత ఆయన తెలుగులో 'భరత్ అనే నేను', 'చి.ల.సౌ.', 'గీత గోవిందం', 'కల్కి', 'బ్రోచేవారెవరురా', 'అల.. వైకుంఠపురములో..', 'జాతిరత్నాలు', 'ఓం భీమ్ బుష్' వంటి చిత్రాల్లో నటించి ప్రేక్షకులను అలరించారు.

# పాక్‌లో దంగల్‌ను అందుకే విడుదల చేయలేదు

**- ఆనాటి వివరాలు వెల్లడించిన అమీర్ ఖాన్**



బాలీవుడ్ స్టార్ హీరో అమీర్ ఖాన్ వైవిధ్యమైన సినిమాలతో ప్రేక్షకులని ఎంతగా అలరిస్తున్నారో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. అమీర్‌ఖాన్ దర్శకత్వం వహించడంతో పాటు– ప్రధాన పాత్రలో రూపొందిన తారే జమీన్ పర్ 2007లో విడుదలై సంచలన విజయం సాధించింది.. ఇప్పుడు ఈ చిత్రానికి సీక్వెల్‌గా రూపొందించిన సినిమా సితారే జమీన్ పర్ . 2018లో స్పానిష్ ఛాంపియన్స్ మూవీ ఆధారంగా హిందీలో రూపొందించిన ఈ సినిమాకు దివ్య నిధి శర్మ కథ అందించగా . ఆర్.ఎస్. ప్రసన్న దర్శకత్వం వహించాడు. ఈ మూవీని అమీర్ ఖాన్ స్వయంగా నిర్మించాడు. జెనీలియా దేశ్‌ముఖ్ కీలక పాత్ర పోషించింది. జూన్ 20న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. గత కొద్ది రోజులుగా మూవీ ప్రమోషన్స్ తో బిజీగా ఉన్న అమీర్ ఖాన్ ఆసక్తికర విషయాలు పంచుకుంటు–న్నారు. ఆయన నటించిన బ్లాక్‌బస్టర్ మూవీ 'దంగల్' పాకిస్తాన్‌లో ఎందుకు విడుదల కాలేదన్న అంశంపై తాజాగా వివరణ ఇచ్చారు. పాక్ లో దంగల్ సినిమా విడుదల కావాలంటే వారు రెండు షరతులు పెట్టారు. మన జాతీయ గీతం, జాతీయ జెండాను మూవీ నుంచి తొలగించాలని అక్కడి సెన్సార్ బోర్డు చెప్పడంతో నేను దానికి ఏ మాత్రం అంగీకరించలేదు. గీతా ఫోగట్ మ్యాచ్ గెలిచిన సన్నివేశంలో భారత జెండాతో పాటు జాతీయ గీతం ఉంటుంది. ఆ రెండింటిని తొలగిస్తినే ఈ చిత్రానికి అనుమతి ఉంటుందని పాక్ సెన్సార్ చెప్పింది. దీంతో వెంటనే నేను మా సినిమా పాకిస్తాన్ లో విడుదల కాదని చెప్పాను. పాకిస్తాన్ విడుదలను రద్దు చేయడం వల్ల కలెక్షన్స్ విషయంలో కాస్త ప్రతికూల ప్రభావం పడుతుందని నిర్మాతలు నాతో చెప్పారు. అయినప్పటికీ, భారతదేశానికి వ్యతిరేకంగా ఉన్న దేనికీ మద్దతు ఇవ్వకూడదని స్పష్టంగా ఆరోజే చెప్పాను అని అమీర్ ఖాన్ అన్నారు. సినిమా విడుదల వల్ల డబ్బు వస్తుంది, కానీ దేశ ప్రయోజనాల విషయంలో మేము రాజీ పడం. దేశానికి వ్యతిరేకంగా ఏ నిర్ణయానికీ మేము ఒప్పుకోము. ఇది నా ఒక్క నిర్ణయమే కాదు, అందరం కూడా అదే అభిప్రాయంతో ఉన్నామని అమీర్ స్పష్టం చేశారు. 2016లో విడుదలైన 'దంగల్' చిత్రం భారత రెజ్లింగ్ చాంపియన్స్ అయిన ఫోగాట్ సిస్టర్స్ జీవితం ఆధారంగా రూపొందింది. ప్రపంచవ్యాప్తంగా ...2,000 కోట్లకు పైగా వసూలు చేసిన ఈ చిత్రం చైనాలో కూడా ఘన విజయం సాధించింది. కానీ పాకిస్తాన్‌లో మాత్రం రాజకీయ కారణాల వలన విడుదల కాలేదు



# ఆ డైరెక్టర్ నన్ను ముంబైకి రమ్మన్నాడు..

టాలీవుడ్ హీరో నేచురల్ స్టార్ నాని నిర్మాతగా మారి తెరకెక్కించిన చిత్రం కోర్ట్. ఈ సినిమాను రామ్ జగదీష్ డైరెక్ట్ చేశారు. ఫోక్సో చట్టం నేపథ్యంలో ఈ సినిమా సాగుతుంది. నాని వాల్ పోస్టర్ సినిమా బ్యానర్ లో వచ్చిన అ!, హిట్ 1, హిట్ 2 వంటి సినిమాల మాదిరిగానే కోర్ట్ సినిమా కూడా మంచి కంటెంట్ మూవీగా పేరు తెచ్చుకుంది. ఈ సినిమాలో ప్రియదర్శి పులికొండ, సాయికుమార్, శివాజీ లతోపాటు హర్ష్ రోషన్, శ్రీదేవి ప్రధాన పాత్రలో నటించారు. ఇన్ స్టా గ్రామ్ లో రిలీజ్ చేస్తూ శ్రీదేవి హీరోయిన్ గా ఛాన్స్ కొట్టేసింది.ఈ సినిమాలో నటనతో ప్రేక్షకులను కట్టిపడేసింది. అయితే కోర్టు సినిమా రిలీజ్ తర్వాత ఈ చిన్నది పలు టీవీ షోల్లో, గేమ్ షో లో పాల్గొన్నది. అయితే శ్రీదేవి తనకు బాలీవుడ్ నుంచి ఆఫర్ వచ్చినట్లు తెలిపింది. ఈ చిన్నది మాట్లాడుతూ.. ప్రముఖ బాలీవుడ్ మ్యూజిక్ డైరెక్టర్ తనకు ఆఫర్ ఇచ్చాడని, మరో మ్యూజిక్ డైరెక్టర్ ఒక కవర్ సాంగ్ కోసం తనతో కలిసి పాడాలని చెప్పాడట. అందుకుగాను శ్రీదేవిని ముంబాయికు రావాలని కోరాడు. దీంతో శ్రీదేవి భయపడినట్లు తెలిపింది. షూట్ కోసం ముంబై రావాలని చెప్పడంతో భయపడిపోయానని, శ్రీదేవి చెప్పుకొచ్చింది. ఇక కోర్ట్ సినిమా భారీ విజయం సాధించడంతో ఈ చిన్నదానికి టాలీవుడ్ లో ఆఫర్లు క్యూ కడుతున్నాయి. శ్రీదేవి ఇంటర్ రెండవ సంవత్సరం చదువుతూ కోర్టు సినిమాలో నటించడం విశేషం.